జన రాజకీయం కోసం ...

₹ 10/-

# లోక్‌సత్తా టైమ్స్

సంపుటి - 5 సంచిక - 14 పక్షపత్రిక జూలై 16 -31, 2014




## అరుణ్ జైట్లీ తొలి బడ్జెట్

## మెరుపులు - మరకలు


JNTU


ఉస్మానియా యూనివర్శిటీ

జన రాజకీయం కోసం...

# లోక్‌సత్తా టైమ్స్

పక్షపత్రిక జూలై 16-31 2014

సంపుటి - 5 సంచిక - 14

## లోపలి పేజీల్లో...

జేపీ స్మృతి కరదీపికగా మరో స్వాతంత్ర్య పోరాటం..... 5
కేంద్రంలో కొత్తప్రభుత్వం - తొలి బడ్జెట్...................... 8
రెండు రాష్ట్రాల మధ్య పన్నుల విభజన.......................... 11
గతం కంటే మెరుగే కానీ, తీవ్ర తప్పిదాలున్నాయి...... 12
సాహసోపేత నిర్ణయాలు లేని కేంద్రబడ్జెట్................ 14
తెలంగాణా, ఏపీలను నిరుత్సాహపరిచిన రైల్వేబడ్జెట్...... 19
రైల్వే సౌకర్యాల కల్పనలో ప్రభుత్వ - ప్రైవేటు భాగస్వామ్యం.......... 21
కేంద్ర ఆర్థిక సర్వే 2013-14....................................... 22
లోక్‌సత్తా పార్టీ ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు వర్కింగ్ కమిటీలు.... 28
పోలవరంలో పునరావాసమే కీలకం.......................... 29
నోటరీకి చెల్లుచీటి...................................................... 31
దేశంలో ఐదు పర్యాటక వలయాల అభివృద్ధికి 500 కోట్లు ........32
నగరాల్లో ఈ- మరుగుదొడ్లు.......................................... 34

## సంపాదక వర్గం

డా॥ జయప్రకాష్ నారాయణ్
ప్రధాన సంపాదకులు

డి.వి.వి.యస్. వర్మ
సంపాదకులు

సంపాదక వర్గం
పి. రవిమారుత్
బండారు రామ్మోహన్‌రావు
ఓంకార్
డా॥ ఆలూరి విజయలక్ష్మి
కె.వి. కుటుంబరావు

బుక్ & కవర్ డిజైన్ : సునీత ఆరిమిల్లి
ఫోటోలు : ఎన్. సంజీవ్ కుమార్

# ప్రక్షాళనకు ప్రజా ఉద్యమాలు రావాలి

## సంపాదకీయం

రాష్ట్రంలో రాజకీయం పూర్తిగా భ్రష్టు పట్టింది. అవినీతి అన్ని రంగాలకు వ్యాపించింది. అన్ని రంగాలలో విలువలకు తిలోదకాలు పలకడానికి ఈ రాజకీయ విషవృక్షమే మూల విరాట్టుగా వుంది. వీటన్నింటికీ నిలువెత్తు నిదర్శనం గత ఎన్నికలు సంప్రదాయ రాజకీయ పార్టీలన్నీ ఎన్నికల్లో వందల కోట్లు ఖర్చు పెట్టాయి. పదుల కోట్లు ఖర్చు పెట్టగలిగిన వారినే అభ్యర్థులుగా నిర్ణయించారు. ఓటర్లని కొన్నారు. కార్యకర్తల్ని, ప్రచారకుల్ని, నాయకుల్ని కొన్నారు. మీడియాను డబ్బుతో మేనేజ్ చేసుకున్నారు. స్వంత ఛానళ్లు, లేదా తమకి బాకాలూదే ఛానళ్లు, పత్రికలతో యుద్ధ వాతావరణాన్ని కొనితెచ్చారు.

అలాగే ఎన్నికల వాగ్దానాలలో ఒకరిని మించి మరొకరు పోటీపడ్డారు. 'అత్త సొమ్ము అల్లుడు దానం' చేసినట్లు ప్రజల సొమ్ముని, ప్రభుత్వ సొమ్ముని స్వంత ఖజానాగా ఓట్ల కోసం అనుచిత ఉచితాల ప్రకటనలలో అంతా ఆరితేరారు. ప్రజాధనాన్ని ఓట్ల కోసం దోచిపెట్టే అరాచక ఆర్థిక కళను విశ్వరూపంలో ప్రదర్శించారు.

ఈ పార్టీలన్నీ ఒక పక్క అగ్రకుల సమీకరణాలకు నెలవు అయ్యాయి. మరోపక్క పేదలను కులాల ప్రాతిపదికగా ఆకర్షించడానికి ఓటు బ్యాంకు పథకాలను సంధించారు. ఇలా సంప్రదాయ పార్టీలు ఎన్నికల్లో గెలవడానికి వాడని అస్త్రం అంటూ లేదు.

వీటన్నింటి పర్యవసానంగా అన్ని తరగతుల ప్రజలలో ఎన్నికలంటే డబ్బుండాలి, కుల రాజకీయం తెలియాలి. జనాకర్షణ ఉచితాల పథకాలుండాలి. ఇవి లేకుండా ఎవరు ఎన్నికల్లో నిలబడినా ఓటమి తప్పదు. అలాంటివారికి రాజకీయాలలో స్థానం వుండదు అన్న భావన అందరిలోనూ కలిగించగలిగారు.

ప్రజలు ప్రభువులుగా వుండాల్సిన ప్రజాస్వామ్యాన్ని ఈ సంప్రదాయ పార్టీలు డబ్బే ప్రభువుగా మార్చేసింది. ఓటర్ల చుట్టూ, వారి సమస్యల చుట్టూ తిరగాల్సిన రాజకీయాన్ని డబ్బు చుట్టూ తిరిగే పరిస్థితి కల్పించింది. ఇప్పుడు ప్రజలు కేవలం ఓటర్లు మాత్రమే. రాజ్యాధికారాన్ని శాసించాల్సిన ఓటర్లు ప్రలోభాలకే పరిమితం చేయబడ్డారు. ఎవరికి ఓటేసినా ధన రాజకీయమే గెలిచే స్థితి కల్పించబడింది. ఆ తర్వాత గెలిచిన వాళ్లు కోట్లు దండుకోడానికి, ఓటర్లకు తాయిలాలు తప్ప అభివృద్ధికి దోహద పడే విధానాలు వుండడం లేదు.

ఈ పరిస్థితులలో సంప్రదాయ పార్టీల నుండి రాజకీయంలో మార్పులు ఆశించడం జరిగేది కాదు.

ప్రజలు ప్రభువులు కావాలంటే ఈ ధన రాజకీయం మీద తిరుగుబాటు తప్ప మరో మార్గం లేదు. ఇలాంటి ప్రజాస్వామ్య విప్లవానికి ముందు గొప్ప భావ విప్లవం రావాలి. ధన రాజకీయ విలువల్ని ప్రతిఘటించే ప్రజా ఉద్యమాలు జరగాలి. డబ్బు, మద్యం, అవినీతి కుల రాజకీయాల్ని అంతం చెయ్యాలనే సామాజిక శక్తులు కొత్త విలువల కోసం ఉద్యమించాలి. వెల్లువలా ఈ క్షుద్ర రాజకీయాన్ని కడిగి పారేసే ప్రజా ఉద్యమం రావాలి. అలాంటి రాజకీయ ఉద్యమం మాత్రమే ఈ పరిస్థితిని చక్కదిద్దగలుగుతుంది.






This is a table with modified ‘Drawer’...This opens on both sides. You may drop the amount there itself...

# కార్టూన్ కార్నర్

## రచనలు పంపండి

‘లోక్‌సత్తా టైమ్స్’ పత్రికలో ప్రచురణ కోసం వ్యాసాలు, గేయాలు, కార్టూన్‌లు, ఉత్తరాలు ఈ కింది చిరునామాకు పంపండి.

**ఎడిటర్, లోక్‌సత్తా టైమ్స్,**

*8-2-674బి/2/9, ప్లాట్ నం : 93*
*హ్యాపీ వ్యాలి, రోడ్ నం. 13ఎ,*
*బంజారాహిల్స్, హైదరాబాద్ - 500 034*

**ఫోన్ నంబర్లు :**
***040- 23311817, 23311819, 23311820, 23312829***
**ఫ్యాక్స్ : *040-23310612***

accountsdept@loksatta.org
loksattatimeslsp@gmail.com

## చందా వివరాలు

జన రాజకీయ వాణి ‘లోక్‌సత్తా టైమ్స్’ పత్రిక చందాదారులుగా చేరండి... చేర్పించండి. సంప్రదించవలసిన ఫోన్ నం: **040-23311817**

విడి ప్రతి : రు. **10** ,
ఏడాది చందా : రు. **200**
మూడేళ్ళ చందా : రు. **500**

చందా రుసుమును “లోక్‌సత్తా టైమ్స్” ఎకౌంట్ నం: 62007167836 ఎస్.బి.హెచ్., పంజాగుట్ట బ్రాంచ్, హైదరాబాద్ పేరిట ఆన్‌లైన్ క్రెడిట్ చేసి వివరాలను ఇ-మెయిల్ చెయ్యవచ్చు.

## లోక్‌సత్తా ప్రకటన రేట్లు

| | బ్లాక్ & వైట్ | మల్టీకలర్ |
|---|---|---|
| సగం పేజీ | ₹ 2,500 | |
| పూర్తి పేజీ | ₹ 5,000 | ₹ 10,000 |
| సెంటర్ స్ప్రెడ్ | ₹ 10,000 | ₹ 20,000 |
| బ్యాక్‌పేజి | - | ₹ 20,000 |
| ఫ్రంట్ ఇన్‌సైడ్ | - | ₹ 15,000 |
| బ్యాక్ ఇన్‌సైడ్ | - | ₹ 15,000 |

♦ ప్రకటన రుసుము Loksatta Times పేరిట హైదరాబాద్‌లో చెల్లుబాటు అయ్యే విధంగా చెక్/డిడి రూపంలో పంపగలరు.

# జేపీ స్మృతి కరదీపికగా మరో స్వాతంత్ర్య పోరాటం

- డా॥ జయప్రకాష్ నారాయణ్



సంపూర్ణ విప్లవ సారథి
జయప్రకాష్ నారాయణ్

దివంగతులు లోక్‌నాయక్ జయప్రకాశ్ నారాయణ్‌కు భారతరత్న పురస్కారం ఇస్తున్నట్లు రాష్ట్రపతి గత వారం ప్రకటించారు. 1970 దశకంలో యువకులుగా ఉన్న ఒక తరాన్ని లోక్‌నాయక్ భావాలు ఉద్యమాలు తీవ్రంగా ప్రభావితం చేశాయి. భారతరత్న వార్త వినగానే నా మనస్సులో ఎన్నో స్మృతులు, ఆలోచనలు, ఊహలు మెదిలాయి. 1971లో గరీబీ హటావో నినాదంతో ఇందిరాగాంధీ ఎదురులేని అధికారాన్ని పొందటం, 1973 కల్లా ప్రజలలో నిరసన పెరగడం ఆ దశాబ్ది పోరాటాలకి నాంది. అంతులేని అవినీతి, అపరిమిత అధికార కేంద్రీకరణ, అర్థం లేని వ్యక్తి ఆరాధన ఇందిరాగాంధీ పాలనకు చిహ్నాలయ్యాయి. అరచేతిలో స్వర్గం చూపించటం, వాగ్దానాలతో మభ్యపెట్టటం, ఆ తరువాత రాజకీయంలో అంతర్భాగమయ్యాయి. అదే సమయంలో రాజ్యాంగ వ్యవస్థలను, ప్రజాస్వామ్య సంప్రదాయాలను తుంగలో తొక్కారు. అర్థం పర్థం లేని అభద్రతా భావం వల్ల ఇందిరాగాంధీ ప్రతిచోటా శత్రువులను, కుట్రలను ఊహించుకున్నారు. ఎక్కడ ఏం జరిగినా 'విదేశీ హస్తం' గూర్చి మాట్లాడారు. 'అస్మదీయుల్ని', అవినీతివరుల్ని అందలాలెక్కించారు. ధిక్కరించిన వారిని శంకరగిరి మాన్యాలు పట్టించారు. ప్రజల జీవన స్థితిగతులు మాత్రం ఏమీ మారలేదు. ఆ నేపథ్యంలో ముందు గుజరాత్‌లో నవనిర్మాణ సమితి పేరుతో రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా విద్యార్థుల ప్రధాన శక్తిగా ప్రజా ఉద్యమం చెలరేగింది. ఆ వెంటనే బీహార్‌లో విద్యార్థులు, పేద ప్రజలు ఉద్యమించారు. రాజకీయాల నుంచి చాలాకాలం దూరంగా ఉండిన సర్వోదయ ఉద్యమకారుడు జయప్రకాశ్ నారాయణ్ పరిస్థితుల ప్రభావం వల్ల ప్రజా ఉద్యమానికి నాయకులయ్యారు.

### దుష్పరిపాలన పట్ల నిరసన

1971లో చిన్నతనంలో ఇందిరాగాంధీ పిలుపు విని, ఆమె వాగ్దానాలకు ముగ్ధులైన చాలా మంది 1973 కల్లా కళ్లు తెరిచి దేశానికి జరుగుతున్న హానిని, ప్రజాస్వామ్యానికి జరుగుతున్న కీడును కొంత అర్థం చేసుకోగలిగారు. ప్రజా ఉద్యమాల వెనక ఉన్న జనం ఆర్తిని, ఆవేదనని అర్థం చేసుకుని పరిష్కారం వెతకాల్సిందిపోయి దమననీతితో ప్రజలను అణచివేయాలని ప్రయత్నించడంతో ఇందిరాగాంధీ పాలన పట్ల చాలా మందికి జుగుప్స పెరిగింది. ఏకవ్యక్తి పాలన, కాంగ్రెస్ 'నాయకుల'

లజ్జారహిత ప్రవర్తన స్వేచ్ఛా ప్రియులకు బాధ కలిగించాయి. ఆ పరిస్థితులలో లోక్‌నాయక్ జయప్రకాశ్ నారాయణ్ (జే.పీ.) 'సంపూర్ణ విప్లవం' పిలుపు ఎందరినో ముఖ్యంగా యువతరాన్ని ఆకర్షించింది. మహోదాత్తమయిన వ్యక్తిత్వం, మూర్తీభవించిన సౌజన్యం పుణికిపుచ్చుకున్న జే.పీ. నాయకత్వం విద్యార్థి ఉద్యమానికి స్ఫూర్తినిచ్చింది. జె.పి. మీద ఇందిరాగాంధీ ఘాట విమర్శలు ఆ ఉద్యమాన్ని నీరుగార్చలేకపోగా, మరింత బలపరిచాయి. ఎవరు ధర్మం కోసం పోరాడుతున్నారో, ఎవరు అధర్మం పక్షాన నిలబడుతున్నారో ప్రజలు చాలా సులభంగా పోల్చుకోగలిగారు. అదే కాలంలో అమెరికాలో వాటర్‌గేట్ కుంభకోణం బయటపడింది. అమెరికా అధ్యక్షుడు రిచర్డ్ నిక్సన్ మన నేతలతో పోలిస్తే చాలా చిన్న తప్పిదాలే చేశాడు. అక్కడి పత్రికలు అమెరికన్ కాంగ్రెస్ (చట్టసభలు) దాన్ని తీవ్రంగా పట్టించుకొని కూపీలు లాగాయి. జనం విపరీతంగా స్పందించారు. క్రమక్రమంగా నిక్సన్ అధికార దుర్వినియోగం చేసినట్లుగా సాక్ష్యాలు బయటపడ్డాయి. 1974 ఆగస్టులో చివరికి పదవీచ్యుతి తప్పదని తేలటంతో, లక్షలాది ప్రజల నిరసనకుతలొగ్గి రిచర్డ్ నిక్సన్ రాజీనామా చేశారు. ఉపాధ్యక్షుడు స్పైరో ఆగ్న్యూ అవినీతి ఆరోపణలపైన అంతకుముందే రాజీనామా చేయవలసి వచ్చింది. చివరికి ఎన్నిక కాని ఉపాధ్యక్షుడు జెరాల్డ్ ఫోర్డ్ అమెరికా అధ్యక్షుడు పదవిని చేపట్టారు. వియత్నాం యుద్ధం కారణంగా అమెరికా అంటే నాటి యువతరంలో చాలా మందికి కోపం ఉండేది. అయినా అత్యంత శక్తిమంతుడయిన అధ్యక్షుడు తప్పుచేయగానే పదవీచ్యుతి చేసిన వ్యవస్థ పట్ల, ప్రజల చైతన్యం పట్ల సహజంగానే గౌరవం పెరిగింది. అంతకు కొన్ని వందల రెట్ల ఘోరాలు చేస్తూ, అధికారాన్ని దుర్వినియోగపరుస్తూ, అవినీతికి పాల్పడుతూ, విశృంఖలంగా, యథేచ్ఛగా, పాతకాలం రాజుల్లాగా విర్రవీగుతున్న ఇక్కడి నేతలను చూస్తే ఎంతటి దుష్ట పాలనని అనుభవిస్తున్నామో ఆలోచనాపరులకు అవగతమైంది. గుజరాత్ ఉద్యమం ఓ కొలిక్కి వచ్చి మొరార్జీదేశాయ్‌ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు. అసెంబ్లీని రద్దు చేయక తప్పలేదు. 1975 ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోయింది. ముఖ్యమంత్రి చిమన్‌భాయ్ పటేల్ గద్దె దిగారు. బాబూభాయ్ పటేల్ నాయకత్వంలో కాంగ్రెసేతర ప్రభుత్వం ఏర్పడింది. ఈ పరిస్థితులలో 1975 జూన్ 12న అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జగ్‌మోహన్‌లాల్ సిన్హా రాయబరేలీలో ఇందిరాగాంధీ ఎన్నిక చెల్లదని తీర్పునిచ్చారు. తన పదవిని కాపాడుకోవడానికి 1975 జూన్ 25 అర్ధరాత్రి ఎమర్జెన్సీ విధించారు. తరువాత బయటపడింది కనీసం మంత్రివర్గం ఆమోదం కూడా లేకుండా ఎమర్జెన్సీ ప్రతిపాదన రాష్ట్రపతి దగ్గరికీ వెళ్లిందనీ, అప్పుడు రాష్ట్రపతిగా ఉన్న ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ కనీసం ఎందుకు ఎమర్జెన్సీ విధించారో తెలుసుకోకుండా, మంత్రివర్గ ఆమోదం ఉందో లేదో పరిశీలించకుండా గుడ్డిగా సంతకం పెట్టారనీ! ఆ అర్ధరాత్రి బి.బి.సి. వింటుంటే ఎమర్జెన్సీ విషయం తెలిసింది!రాత్రికి రాత్రే దాదాపు లక్ష మందిని అంతరంగిక భద్రతా చట్టం (మీసా) కింద నిర్బంధంలోకి తీసుకున్నారు. నాజీ పోలీసుల స్థాయిలో అర్ధరాత్రి తలుపు చప్పుళ్లు, ఏమవుతోందో తెలుసుకునే లోపే అరెస్టులు జరిగాయి! ఎందరో యువకులు ఆగ్రహంతో ఊగిపోయారు. జె.పి. పిలుపునివ్వగలిగితే, స్వేచ్ఛ కోసం వేల మంది ప్రాణాలిచ్చేవారు! అంతటి ఉద్రేకం, ఆదర్శం, స్వేచ్ఛాప్రియత్వం నాటి యువతరం నరాల్లో ఉప్పొంగాయి. ప్రభుత్వం విధించిన సెన్సారుషిప్ పుణ్యమా అని పత్రికల్లో వార్తలే తెలిసేవి కావు. రేడియోలో ఇందిరాగాంధీ భజనలు తప్ప మరో అంశమే ఉండేది కాదు. చివరికి అప్పటి కాంగ్రెస్ అధ్యక్షుడు దేవకాంత బారువా "ఇందిరా ఈజ్ ఇండియా, ఇండియా ఈజ్ ఇందిరా' అని స్తోత్రం చేసి, 5000 సంవత్సరాల అవిచ్ఛిన్న చరిత్ర గల దేశానికి ఎన్నటికీ మరిచిపోలేని తలవంపులు తెచ్చాడు. యువరాజుగా సంజయ్‌గాంధీ వెలుగొందాడు. అతడొక రాజ్యాంగాతీత శక్తిగా రంగప్రవేశం చేసి కేంద్ర మంత్రులను, ముఖ్యమంత్రులను పాదాక్రాంతులని చేసుకున్నాడు. జుగుప్సకరమైన భజనలు, స్తోత్రాలు, వందిమాగధుల పొగడ్తలు, నయవంచకుల దాసోహాలు, ఎన్నో పత్రికల స్వయం సెన్సార్‌షిప్పులు భరించరానివిగా తయారయ్యాయి. అదే సమయంలో అసమాన ధైర్యంతో నిరంకుశత్వాన్ని ఎదిరించిన ధీరులున్నారు. నిర్భయంగా వీలైనంత మేరకు వాస్తవాన్ని ప్రజలకందించిన కొన్ని పత్రికలున్నాయి. అధికారంలో అధిక సంఖ్యాకులు అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారు. ప్రభుత్వం మోచేతి నీళ్లు తాగే వాళ్లలాగా, కిరాయిగూండలలా ప్రవర్తించారు. ఎమర్జెన్సీ అండతోస్వంత లాభం కోసం పని చేశారు. కొందరు సమర్థులయిన అధికారులు ఎమర్జెన్సీలో తాతత్కాలికంగా ఏ ఆటంకం లేకుండా కొంత మంచిని కూడా సాధించారు. కాని, తరువాతి కాలంలో అద్వానీ పాత్రికేయులనుద్దేశించి అన్నట్లుగా

"చాలా మంది ఒదిగి ఉండమని ఆదేశిస్తే, నేల మీద పాకటానికి సిద్ధపడ్డారు". జైలులో జె.పి. ఆరోగ్యం కొద్ది నెలల్లోనే క్షీణించింది. మూత్రపిండాలు పాడయ్యాయి. ఆయన్ని విడుదల చేశారు. ఎంత కాలం ఎమర్జెన్సీ కొనసాగుతుందో తెలియక జనం విలవిల్లాడారు. పార్లమెంట్ తన పదవీకాలన్ని తానే పెంచుకుంది. 1976 మార్చిలోగా జరగవలసిన పార్లమెంట్, శాసనసభల ఎన్నికలు వాయిదా పడ్డాయి. దేశంలో ఇక ఎన్నికలు జరుగుతాయో లేదోననే శంక చాల మందిని వేధించింది. భారతదేశం పూర్తిస్థాయి ఏకవ్యక్తి నియంతృత్వానికి గురయ్యింది. జార్జి ఫెర్నాండెజ్ వంటి వారు కొంతకాలం బయట వీరోచిత పోరాటం చేసి చివరికి అరెస్టయ్యారు. అలాంటి వారు బతికి బట్టకడతారో లేదో తెలియని పరిస్థితి దాపురించింది. జైళ్లల్లో మగ్గుతున్న కొందరు ప్రతిపక్షాల నాయకులు ధైర్యం కోల్పోయే పరిస్థితి ఏర్పడింది. 1977 ప్రారంభంలో ఇందిరాగాంధీ హఠాత్తుగా ఎన్నికలు ప్రకటించారు. ఎమర్జెన్సీ కొనసాగిస్తూనే జైళ్లలోంచి కొందరు నాయకులను విడుదల చేశారు. కొన్ని స్వేచ్ఛలను పునరుద్ధరించారు. పత్రికల సెన్సార్‌షిప్‌ను సడలించారు. వెంటనే జగజ్జీవనరాం, హేమవతీనందన్ బహుగుణ కాంగ్రెస్‌ను వదలి 'కాంగ్రెస్ ఫర్ డెమోక్రసీ'ని స్థాపించారు. జైళ్ళ నుంచి బయటకు వచ్చిన ప్రతిపక్ష నాయకులు ఏకమై జె.పి. ఆశీస్సులతో జనతా పార్టీని స్థాపించారు. ఎన్నికలలో సమైక్యంగా పోటీ చేసి ఉత్తరాదిన కాంగ్రెస్‌ను మట్టికరిపించారు. 1977 మార్చి 21న వెలువడ్డ ఎన్నికల ఫలితాలతో ఢిల్లీ నగరానికి కొన్ని వందల కిలోమీటర్ల దూరం వరకు కాంగ్రెస్ ఒక్క సీటు కూడా గెలవలేక పోయింది. ఇందిరాగాంధీ స్వయంగా రాయబరేలీలో ఓడిపోయారు. ఆమె కుమారుడు సంజయ్‌గాంధీ ఓటమిపాలయ్యారు. కొన్ని పత్రికలు 1977 మార్చిలో కూడా అబద్ధాలు ప్రచారం చేసి పాలకపక్షానికి బాకాలుగా పనిచేసి శాశ్వత అపకీర్తిని మూటగట్టుకున్నాయి. జనతా పార్టీ అధికారంలోకి వచ్చి నియంతృత్వానికి అంతం పలికింది. ఇంతా చేసి, ఆటగాళ్లు మారారు గాని, ఆట నియమాలు కొనసాగాయని త్వరలోనే తెలిసిపోయింది. నియంతృత్వం నశించిందిగాని పాలన మెరుగుడపలేదు. అనతికాలంలోనే జనతా ప్రభుత్వం విఫలమయింది. ఆ పార్టీ ముక్కలయింది. 1980లో జనతా వైఫల్యాన్ని, ఉల్లిపాయల ధరలను చూపెట్టి ఇందిరాగాంధీ మళ్లీ అధికారం కైవసం చేసుకున్నారు. శారీరక అనారోగ్యం, మానసిక అశాంతి 1979లో జె.పి. మరణానికి కారణమయ్యాయి. ఇన్నేళ్ల తరువాత భారత ప్రభుత్వం జె.పి.కి భారతరత్న పురస్కారమిస్తున్నామని ప్రకటించింది. కోట్లాది మంది ప్రజలను ప్రభావితం చేసి, కనీసం రెండు తరాల భారతీయుల హృదయాల మీద చెరగని ముద్ర వేసిన లోక్‌నాయక్ జయప్రకాశ్ నారాయణ్‌కు 'భారతరత్న'లు, ఇతర బిరుదులు అక్కరలేదు. 1930 నుంచి భారత చరిత్రను ఎవరు ఎలా రాసినా అందులో జె.పి.స్థానం అద్వితీయం. ఒకరకంగా నేడు ఆయనకు 'భారతరత్న' ప్రకటించి ఆయన స్థానాన్ని తగ్గించారు. మహాత్మాగాంధీ, సర్దార్ వల్లభాయ్ పటేల్, పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ, నేతాజీ సుభాష్ చంద్రబోస్, లోక్‌నాయక్ జయప్రకాశ్ నారాయణ్.. ఈ ఐదుగురి స్థానాన్ని ఈ శతాబ్ది భారత చరిత్ర నుంచి ఎవ్వరూ తొలగించలేరు. గాంధీజీ వంటి వారికి ఏవో అవార్డులు, పురస్కారాలు, బిరుదులు ఇవ్వనక్కరలేదు.

**వైఫల్యాల నుంచి పాఠాలు**

ఈ రూపంగా స్వతంత్రనంతరం మన వైఫల్యాలని సమీక్షించుకోడం మంచిదే. అంత జనబలంతో ముందుకొచ్చిన సంపూర్ణ క్రాంతి ఉద్యమం ఎందుకు విఫలమయింది? ఒక గాంధేయ విప్లవంగా ప్రజలంతా భావించిన జనతా విజయం స్వల్పకాలంలో ఎందుకు చేదు స్మృతులను మిగిల్చింది? నేతలు ఎక్కడ తప్పటడుగులు వేశారు. ఇవన్నీ మననం చేసుకోవాలి. చరిత్ర పాఠాలను గుర్తుంచుకోవాలి. నిజమయిన స్వరాజ్యం కోసం రెండో స్వతంత్ర పోరాటం చేపట్టాలి. గత అనుభవాల సారాన్ని వంటపట్టించుకుని, తగిన పరిజ్ఞానంతో సంఘటితంగా ఉద్యమించాలి. దిశ తెలియని గందరగోళంలో మగ్గిపోతున్న నేటి యువతకు విజ్ఞతతో కూడిన మార్గాన్ని చూపాలి. నిర్దిష్టమైన, ఆచరణ సాధ్యమయిన, అందరికీ ఆమోదయోగ్యమయిన ప్రజాస్వామ్య లక్ష్యాల కోసం పోరాడాలి. అదే జె.పి.కి మరెందరో స్వతంత్ర పోరాట యోధులకు ఇచ్చే నిజమైన నివాళి.

* * *

**జేపీ భవిష్యత్ భారతం**

**డిసెంబర్ 28, 1998**

### తయారీ రంగానికి, ఉద్యోగాల కల్పనకు పెద్దపీట

# కేంద్రంలో కొత్త ప్రభుత్వం - తొలి బడ్జెట్

### ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ ప్రసంగంలో ముఖ్యాంశాలు

- ఎన్నికల ప్రణాళికను ప్రతిఫలించిన బడ్జెట్
- రక్షణ రంగం, బీమా రంగంలో ఎఫ్‌డీఐ పరిమితి పెంపు
- తెలంగాణకు ఉద్యాన విశ్వవిద్యాలయం
- ఏపీకి వ్యవసాయ విశ్వవిద్యాలయం, ఐఐటీ, ఎయిమ్స్ తరహా సంస్థ
- సుస్థిర వృద్ధికి, ఆర్థిక క్రమశిక్షణకు చర్యలు
- లక్షిత వర్గాలకే రాయితీలు అందేలా సంస్కరణలు
- యువత నైపుణ్యాభివృద్ధికి స్కిల్ ఇండియా
- 100 స్మార్ట్ సిటీలకు రూ.7,700 కోట్లు

సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్ (అందరితో కలిసి అందరి వికాసానికి) అంటూ ఎన్నికల ప్రణాళికలో హామీ ఇచ్చిన మోడీ ప్రభుత్వం ఆ హామీల అమలు దిశగా తొలి అడుగు వేసింది. అస్తవ్యస్తంగా ఉన్న ఆర్థిక వ్యవస్థను గాడిన పెట్టే విధంగా తొలి బడ్జెను ప్రవేశపెట్టింది. అన్ని వర్గాల ఆకాంక్షల మధ్య సమతౌల్యం సాధించే ప్రయత్నం చేసింది. యూపీఏ ప్రభుత్వంలో నిర్ణయశక్తి లోపించడం వల్లే భారత వృద్ధి కుంటుపడిందని తొలి నుంచీ ఎన్‌డీఏ చెబుతూ వస్తున్న నేపథ్యంలో ఆ లోపాన్ని సరిదిద్దడానికి చొరవ చూపింది. మొదటి బడ్జెట్‌లోనే స్పష్టమైన నిర్ణయాలను ప్రకటించింది.

సుస్థిర వృద్ధిని సాధించడానికి సాహసోపేత చర్యలు తీసుకోవాల్సి ఉందని ఆర్థికమంత్రి అరుణ్‌జైటీ అన్నారు. ఆర్థిక క్రమశిక్షణకు ప్రాధాన్యం ఇవ్వాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. రూ. 17,94,892 కోట్ల వార్షిక వ్యయ అంచనాలతో గురువారం లోక్‌సభలో బడ్జెట్‌ను ప్రవేశట్టిన జైట్లీ... రంగాల వారీగా ప్రాధమ్యాలను సభ ముందు ఉంచారు. ఆర్థికరథానికి రెండు చక్రాలైన వ్యవసాయ, పారిశ్రామిక రంగాలను పరుగులు పెట్టించడానికి అవసరమైన ముఖ్య చర్యలను ప్రతిపాదించారు. అరుణ్‌జైట్లీ ఆవిష్కరించిన దేశ ఆర్థికముఖచిత్రం, తీసుకోబోతున్న దిద్దుబాటు చర్యల వివరాలు..

### అవకాశాలను కోల్పోయాం

తామున్న పరిస్థితుల నుంచి బయటపడాలన్న బలమైన ఆకాంక్ష పేదల్లో ఉంది. కొత్త మధ్యతరగతిలో భాగం కావాలని కోరుకుంటున్నారు. అయితే నిర్ణయాల్లో జాప్యం, మందగమనం



బడ్జెట్ ప్రవేశపెడుతున్న అరుణ్ జైట్లీ

వల్ల వారికి అవకాశాలు మూసుకుపోయాయి. నిరుద్యోగం, ప్రాథమిక సౌకర్యాల కొరత, మౌలిక సదుపాయాల లేమి, పాలనలో నిర్లిప్తతతో ఇంకా సతమతమవ్వాలని దేశం కోరుకోవడం లేదు.

### కొత్త బాటలు వేస్తాం

అధిక వృద్ధి ఫలితాలు, ద్రవ్యోల్బణం తగ్గుదల, విదేశీ చెల్లింపుల్లో సుస్థిర సమతూకం సాధించే దిశగా బాటలు వేస్తాం. ఈ దిశగా రూపొందించిన సమగ్ర కార్యాచరణ ప్రణాళికే ఈ బడ్జెట్. వచ్చే మూడు, నాలుగేళ్లలో 7-8శాతం లేదా అంతకన్నా ఎక్కువగా సుస్థిర వృద్ధి సాధించే చేసే దిశగా చేపట్టిన ప్రయాణంలో.. ఈ బడ్జెట్ తొలి అడుగు మాత్రమే. ఈ




ప్రభుత్వం ఏర్పాటై 45 రోజులు మాత్రమే పూర్తయినందున తొలి బడ్జెట్‌లోనే అంతా చేయాలని ఆశించడం సరైనది కాదు.

**అందరితో కలిసి... అందరి వికాసానికి..**

పేదరిక నిర్మూలనకు తీసుకుంటున్న చర్యలు.. సరిగ్గా లక్ష్యాన్ని సాధించేలా చూడాల్సిన అవసరం ఉంది. ప్రజల్లో పెరుగుతున్న ఆకాంక్షలను మోడీ ప్రభుత్వం అనుసరించే అభివృద్ధి వ్యూహంలో, "అందరితో కలిసి.. అందరి వికాసానికి" (సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్) విధానంలో ప్రతిఫలిస్తాం. దృఢమైన భారత నిర్మాణానికి, సచేతన భారత నిర్మాణానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని హామీ ఇస్తున్నాం.

మన నిర్ణయలోపంతో భవిష్యత్తుతరాలను ఎందుకు బాధ పెట్టాలి?: ప్రస్తుత ఆర్థిక పరిస్థితి మనకు ఒక పెద్ద సవాల్. ఈ పరిస్థితిని ఇలాగే కొనసాగిస్తూ నిస్సహాయులుగా మిగిలిపోవాలా? మనం నిర్ణయం తీసుకోలేకపోవడం వల్ల భవిష్యత్తులోనూ బాధలు అనుభవించాలా? వృథా వ్యయం, ప్రజాకర్షక విధానాల తాలూకా బాధితులుగా మిగిలిపోవాలా? పరిష్కారం సుస్పష్టం. వృద్ధిని పునరుద్ధరించాలి. మన అభివృద్ధి అవసరాలు సరిపడా వనరులు సమకూరాలంటే ముఖ్యంగా తయారీ రంగం, మౌలిక సదుపాయాల రంగంలో వృద్ధిని పునరుద్ధరించాలి. ఆర్థిక పరిపుష్టిని, ఆర్థిక క్రమశిక్షణను సాధించే దిశగా ఆర్థిక వివేచన ప్రదర్శించాలి. మన వద్ద ఉన్న వనరులకు మించి ఖర్చు చేయజాలం. మన భవిష్యత్తు తరాలకు అప్పులను మిగల్చలేం. భవిష్యత్తులో పన్నుల ద్వారా నిధులు సమకూర్చుకోవచ్చంటూ ఇవాళ ఖర్చు పెట్టలేం. ఆర్థికవ్యవస్థను బలోపేతం చేయడానికి మరిన్ని వనరులను అత్యవసరంగా సమకూర్చుకోవాలి. ఇందుకోసం జీడీపీలో పన్ను నిష్పత్తిని మరింత మెరుగుపర్చుకోవాలి. పన్నేతర ఆదాయాలు పెంచుకోవాలి. ఖర్చు తగ్గించుకోవడం ద్వారా గత రెండేళ్లలో ఆర్థికలోటును తగ్గించుకున్నామే కానీ అధిక ఆదాయం సముపార్జించడం ద్వారా కాదన్న సంగతిని గుర్తుంచుకోవాలి.

**వ్యయ నిర్వహణ కమిషన్**

కనిష్ఠ ప్రభుత్వం–గరిష్ఠ పరిపాలన లక్ష్యానికి మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. వ్యయ సంస్కరణలకు తీసుకోవాల్సిన చర్యలను సూచించడానికి ప్రభుత్వం.. వ్యయ నిర్వహణ కమిషన్‌ను ఏర్పాటు చేస్తుంది. ఈ ఆర్థిక సంవత్సరంలోనే ఈ కమిషన్.. మధ్యంతర నివేదికను సమర్పిస్తుంది. ఆహార, చమురు రాయితీలు సహా రాయితీల విధానాన్ని సంస్కరించాలని ప్రతిపాదిస్తున్నాం. అణగారిన,వర్గాలు, పేదలు, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు ఈ విషయంలో రక్షణలు కొనసాగిస్తూ, లక్షిత వర్గాలకు సక్రమంగా రాయితీలు అందే విధంగా మార్పులు చేస్తాం. యూరియా కొత్త విధానాన్ని రూపొందిస్తాం.

పెట్టుబడిదారులకు నష్టం చేకూర్చని విధంగా పన్ను విధానాలు: గతకాలం నుంచి వర్తించే విధంగా చట్టాలు చేసే



ప్రభుత్వాధికారాన్ని ఎవరూ ప్రశ్నించజాలరు. అయితే ఇటువంటి చట్టాలు చేసేటప్పుడు అవి ఆర్థికవ్యవస్థపై, పెట్టుబడులపై ఎటువంటి ప్రభావం చూపిస్తాయో గమనంలోకి తీసుకోవాలి. ఆదాయపుపన్ను చట్టానికి 2012లో ఈ విధంగా చేసిన సవరణలు ఏ విధంగా న్యాయవివాదానికి దారితీశాయో అందరికీ తెలుసు. ఈ నేపథ్యంలో... ఈ సభకు, పెట్టుబడిదారులకు ఒక హామీ ఇవ్వదల్చుకున్నాం. స్థిరమైన, అంచనాలకు తగ్గ పన్ను విధానాలకు కట్టుబడి ఉంటాం. ఈ విధానాలు.. పెట్టుబడులకు అనుకూలంగా, వృద్ధిని పరుగులు పెట్టించే విధంగా ఉంటాయి. 2012లో చేసిన సవరణల కారణంగా తలెత్తే తాజా కేసులపై చర్యలు తీసుకునే ముందు.. వాటిని ప్రత్యక్ష పన్నుల కేంద్ర బోర్డు (సీబీడీటీ) ఏర్పాటు చేసే ఉన్నత స్థాయి కమిటీ సమీక్షిస్తుంది.

## బడ్జెట్ సంగ్రహ రూపం

| (రూ.వేల కోట్లలో) | 2012-13 వాస్తవ మొత్తాలు | 2013-14 బడ్జెట్ అంచనాలు | 2013-14 సవరించిన అంచనాలు | 2014-15 బడ్జెట్ అంచనాలు |
|---|---|---|---|---|
| రెవెన్యూ వసూళ్లు | 879.2 | 1,056.3 | 1029.3 | **1,189.8** |
| మూలధన వసూళ్లు | 531.1 | 609.0 | 561.2 | **605.1** |
| మొత్తం వసూళ్లు | 1,410.4 | 1,665.3 | 1590.4 | **1,794.9** |
| ప్రణాళికేతర వ్యయం | 996.7 | 1,110.0 | 1114.9 | **1,219.9** |
| ప్రణాళికా వ్యయం | 413.6 | 555.3 | 475.5 | **575.0** |
| మొత్తం వ్యయం | 1,410.4 | 1,665.3 | 159.0 | **1,794.9** |
| రెవెన్యూ లోటు | 364.3 | 379.8 | 370.3 | **378.3** |
| వాస్తవ రెవెన్యూ లోటు | 248.6 | 205.2 | 232.1 | **210.2** |
| ద్రవ్య లోటు | 490.2 | 542.5 | 524.5 | **531.2** |
| ప్రాథమిక లోటు | 177.0 | 171.8 | 144.5 | **104.2** |

### పన్నుచట్టాలపై స్పష్టతనిస్తాం

ప్రస్తుతం రూ. 4లక్షల కోట్లకు పైగా పన్ను డిమాండ్‌పై వివిధ న్యాయస్థానాలు, అప్పిలేట్ అథార్టీల్లో వివాదాలు నడుస్తున్నాయి. దేశంలోని పన్ను చెల్లింపుదారులకు ఇది ఆందోళన కలిగించే విషయం. ప్రత్యక్ష పన్నుల్లో న్యాయవివాదాలను తగ్గించడానికి చట్టపరమైన, పరిపాలనపరమైన మార్పులు అవసరం. పరిపాలనపరమైన చర్యల్లో భాగంగా పన్ను చట్టాల్లో ఎక్కడెక్కడ స్పష్టత అవసరమో గుర్తించడానికి ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేస్తాం. వాణిజ్య, పారిశ్రామిక వర్గాలతో ఈ కమిటీ.. నిరంతరం భేటీ అవుతూ సూచనలు స్వీకరిస్తుంది. ఈ కమిటీ చేసిన సిఫార్సుల ఆధారంగా సీబీడీటీ, ఎక్సైజ్, కస్టమ్స్ కేంద్ర బోర్డు(సీబీఈసీ) రెండు నెలల్లో తగిన వివరణలు ఇస్తుంది.

### ఉద్యోగాల కల్పనకు ఎఫ్‌డీఐలు

భారత ఆర్థిక వ్యవస్థకు ప్రయోజనకారిగా ఉండేలా ఎంపిక చేసిన రంగాల్లో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల(ఎఫ్‌డీఐ)ను ప్రోత్సహించాలన్నది ఎన్‌డీఏ ప్రభుత్వ విధానం. ఎఫ్‌డీఐలు అదనపు వనరులను తీసుకొస్తాయి. దేశీయ తయారీ రంగానికి ఊతంగా నిలుస్తాయి. ఉద్యోగాల కల్పనకు ఉపయోగపడతాయి. ఉద్యోగాల కల్పనకు మన తయారీ రంగాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది. మన రక్షణ రంగ అవసరాలు తీర్చుకోవడానికి విదేశీ ప్రభుత్వాల నియంత్రణలో ఉన్న కంపెనీలపై, విదేశీ ప్రైవేటు సంస్థలపై ఎక్కువగా ఆధారపడుతున్నాం. దీనివల్ల విదేశీ మారకద్రవ్యం ఎక్కువగా తరలిపోతోంది. ప్రస్తుతం ఈ రంగంలో 26శాతం ఎఫ్‌డీఐలకు అనుమతి ఇస్తున్నాం. దీన్ని

6శాతానికి పెంచుతున్నాం. దీనిపై పూర్తిగా భారత నియంత్రణే ఉంటుంది. బీమా రంగంలోనూ ప్రస్తుతం ఎఫ్‌డీఐలపై 26శాతం పరిమితి ఉండగా దాన్ని 49శాతానికి పెంచాలని ప్రతిపాదిస్తున్నాం. తయారీ యూనిట్లు తమ ఉత్పత్తులను ఎటువంటి అదనపు అనుమతులు లేకుండానే ఈ కామర్స్ ద్వారా విక్రయించుకోవచ్చు.

### సాహసోపేతమైన చర్యలు తప్పవు

చమురు ధరలపై ఇరాక్ సంక్షోభం ప్రభావం పడుతోంది. మధ్య ప్రాచ్యంలో అస్థిరత కొనసాగుతూనే ఉంటుంది. రుతుపవనాలు ఈ ఏడాది అంచనాలకు అందడం లేదు. మన ఆర్థిక వ్యవస్థకు శాపంగా పరిణమించిన నల్లధనం సమస్య ఉండనే ఉంది. ఇన్ని ప్రతికూలతలు ఉన్న నేపథ్యంలో ఆర్థిక కార్యకలాపాలు పెంచడానికి, వృద్ధిని పరుగులు పెట్టించడానికి కొన్ని సాహసోపేతమైన చర్యలు తప్పవు. ■

# రెండు రాష్ట్రాల మధ్య పన్నుల విభజన

గత ఏడాది వరకూ ఒకే రాష్ట్రానికి కేంద్ర పన్నులు, సుంకాల్లో వాటా లభిస్తుండగా ఈ సారి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రెండు రాష్ట్రాలకూ వేర్వేరుగా వాటా లభించింది. మొత్తం పన్నుల్లో ఆంధ్రప్రదేశ్‌కు రూ. 16.838.77 కోట్లు, తెలంగాణాకు రూ. 9,749.36 కోట్లు లభించాయి. కేంద్ర పన్నులు, సుంకాల్లో ఆంధ్రప్రదేశ్ వాటా 4.04 శాతం కాగా, తెలంగాణ వాటా 2.89 శాతం. కార్పొరేషన్ ట్యాక్స్‌లో ఆంధ్రప్రదేశ్‌కు రూ. 5,774.78 కోట్లు. తెలంగాణకు రూ. 3212.67 కోట్లు, ఆదాయపన్నులో ఆంధ్రప్రదేశ్‌కు 3834.81 కోట్లు. తెలంగాణకు రూ. 2089.05 కోట్లు, సంపద పన్నులో ఆంధ్రప్రదేశ్‌కు 13.40 కోట్లు, తెలంగాణకు రూ. 7.45 కోట్లు కస్టమ్స్‌లో ఆంధ్రప్రదేశ్‌కు రూ. 2677.84 కోట్లు, తెలంగాణకు 1490.76 కోట్లు, ఎక్సైజ్ సుంకంలో ఆంధ్రప్రదేశ్‌కు రూ. 1768.32 కోట్లు, తెలంగాణకు రూ. 990.65 కోట్లు సర్వీస్ ట్యాక్స్‌లో ఆంధ్రప్రదేశ్‌కు రూ. 2769.64 కోట్లు, తెలంగాణకు రూ. 1958.77 కోట్లు లభించాయి.

## కేంద్రబడ్జెట్‌లో ఏపి పునర్వ్యవిభజన చట్టానికి హామీలు

బడ్జెట్ ప్రసంగం సందర్భంగా కేంద్ర ఆర్థికశాఖ మంత్రి అరుణ్‌జైట్లీ ఆంధ్రప్రదేశ్‌కు కొన్ని జాతీయ సంస్థలను ప్రకటించడంతోపాటు పునర్వ్యవస్థీకరణ చట్టంలో పేర్కొన్న అన్ని అంశాలనూ కేంద్ర ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుని నిధులు కేటాయిస్తుందని స్పష్టం చేశారు. ఎయిమ్స్‌కు రూ. 500 కోట్లు కేటాయించారు. ఏపీలో ఏర్పాటు చేయనున్న వ్యవసాయ విశ్వవిద్యాలయానికి రూ. 100 కోట్లు కేటాయించారు. విశాఖపట్నం నుంచి చెన్నై వరకు పారిశ్రామిక కారిడార్‌ను ఏర్పాటు చేస్తామని విత్త మంత్రి ప్రకటించారు. అనంతపురం జిల్లా హిందూపురంలో జాతీయ కస్టమ్స్ అండ్ ఎక్సైజ్ అకాడమీ ఏర్పాటు, కాకినాడ ప్రాంతాన్ని హార్డ్‌వేర్ ఎగుమతి కేందఅరంగా తీర్చిదిద్దడం, కృష్ణపట్నాన్ని ఇండస్ట్రియల్ స్మార్ట్‌సిటీగా అభివృద్ధి చేయడం వంటి అంశాలతో ఆంధ్రప్రదేశ్‌కు బడ్జెట్‌లో సముచిత ప్రాధాన్యమే ఇచ్చారు. పోలవరం ప్రాజెక్టును అమలు చేసేందుకు వీలుగా పోలవరం ప్రాజెక్టు అథారిటీకి రూ. 250 కోట్లు కేటాయించారు. కొత్త రాజధానికి మౌలిక సదుపాయాల కోసం అదనపు కేంద్ర సహాయం కింద వెంటనే రూ. 100 కోట్లు కేటాయించారు. పునర్వ్యవస్థీకరణ చట్టంలో హామీ ఇచ్చిన విధంగా ఐఐటీ, ఎన్ఐటీ, ఐఐఎం, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ ఎడ్యుకేషన్ రీసెర్చ్(ఐఐఎస్ఇఆర్), ట్రిపుల్‌ఐటీ, గిరిజన యూనివర్సిటీ, కేంద్రీయ విశ్వవిద్యాలయాలను ఏర్పాటు చేస్తామని, ప్రస్తుతానికి వీటికి కోటి రూపాయలు చొప్పున నిధులు కేటాయిస్తున్నట్లు ప్రకటించారు.

విశాఖ, విజయవాడ–గుంటూరు–తెనాలి మెట్రో రైలుకు రూ. 10 కోట్లు

విశాఖపట్టణం, విజయవాడ–గుంటూరు–తెనాలి నడుమ మెట్రో రైలు కోసం ఈక్విటీ మద్దతు కింద రూ. 10 కోట్లు కేటాయించారు. విశాఖపట్టణం, విజయవాడ, తిరుపతి విమానాశ్రయాల స్థాయి పెంచాలని నిర్ణయించారు.

**మరిన్ని నిధులు వస్తాయి**

ఆంధ్రప్రదేశ్‌లోని రాయలసీమ, ఉత్తర కోస్తా ప్రాంతంలో ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీని ప్రకటించి అమలు చేస్తారు. దీనికి నిధులను వెనుకబడిన ప్రాంతాల గ్రాంట్ నిధి, ఆర్థిక మంత్రిత్వశాఖలో వ్యయ విభాగం నుంచి విడుదల చేస్తారు. ప్రణాళికా సంఘంలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసినందున, ఏపీకి ప్రత్యేకహోదాపై ఆ విభాగం నిర్ణయం తీసుకుంటుందని ఆర్థికమంత్రిత్వ శాఖ వర్గాలు తెలిపాయి. విశాఖపట్నంలోని ఫ్రీ ట్రేడ్, ఎక్స్‌పోర్ట్ ప్రాసెసింగ్ జోన్ అభివృద్ధికి రూ. 7.72 కోట్లు, నక్సల్ ప్రభావిత ప్రాంతాల్లో జాతీయ రహదారుల అభివృద్ధి కింద విజయవాడ–రాంచీ జాతీయ రహదారి నిర్మాణం. విశాఖపట్నం పోర్టు ట్రస్టుకు రూ. 306 కోట్లు. రుణాల కింద మరో రూ. 50 కోట్లు. విశాఖపట్నం పోర్టులో ఇనుపఖనిజం దిగుమతికి మెకనైజ్డ్ హ్యాండ్లింగ్ ప్లాంట్ ఏర్పాటు వంటి వాటికీ బడ్జెట్‌లో చోటు కల్పించారు.

# గతం కంటే మెరుగే కానీ, తీవ్ర తప్పిదాలున్నాయి

**కేంద్ర బడ్జెట్‌పై జేపీ**

ఆర్థికమంత్రి అరుణ్‌జైట్లీ లోక్‌సభలో ప్రవేశపెట్టిన కేంద్రబడ్జెట్ 2014-15 గత యూపీయే పాలనలో కంటే మెరుగ్గా ఉంది కానీ ఎన్నో ఆకాంక్షలతో ప్రజలిచ్చిన చరిత్రాత్మక తీర్పుకి తగ్గ మార్పుని తెచ్చేందుకు తగిన చర్యలు, ధైర్యం అందులో కొరవడ్డాయని లోక్‌సత్తా పార్టీ జాతీయ అధ్యక్షుడు డా॥ జయప్రకాష్ నారాయణ్ అన్నారు. మౌలిక సదుపాయాలు, వస్తూత్పత్తి మీద గట్టి దృష్టి పెట్టి రాయితీలివ్వటం, చిన్న పరిశ్రమలకు ప్రోత్సాహం, విద్యుత్, రవాణాకు సబ్సిడీలు, పన్నుల సంస్కరణలకు ప్రయత్నం, విదేశీ సహా పెట్టుబడులకు ప్రోత్సాహం, ద్రవ్యలోటు కట్టడికి రోడ్‌మ్యాప్ వంటి సానుకూలాంశాలున్నా వ్యవసాయం, విద్య, ఆరోగ్యం వంటి అత్యంత కీలకరంగాలలో మౌలికతప్పిదాలు కొనసాగాయని, చమురు, గ్యాస్, ఆహార రంగాలలో అసంబద్ధంగా ఉన్న సబ్సిడీలను ఎలా దారికి తెస్తారో వివరించే చొరవ కొరవడిందని అన్నారు. గత ప్రభుత్వం కంటే మెరుగ్గా ఉన్నామనుకుంటే చాలదని, భారతదేశాభివృద్ధికి కీలకమైన ఈ దశలో తప్పిదాల్ని, అస్పష్టతల్ని సవరించుకుని చర్యలు చేపట్టకపోతే వచ్చే పదేళ్ల తర్వాత మేలుకొన్నా పెద్దగా ఫలితం ఉండదని జేపీ హెచ్చరించారు.

కేంద్రబడ్జెట్‌పై లోక్‌సత్తా పార్టీ ప్రధాన కార్యాలయంలో పార్టీ నేతలు కటారి శ్రీనివాసరావు, బండారు రామ్మోహనరావు, ఎన్. సరోజాదేవితో కలిసి జయప్రకాష్ నారాయణ్ మీడియాతో మాట్లాడారు.

జేపీ మాట్లాడుతూ... ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్ని నెరవేరుస్తూ ఆర్థికాభివృద్ధిని పెంచాలన్న సంకల్పం బడ్జెట్‌లో కనిపించిందన్నారు. దేశం వేగంగా ఆర్థికాభివృద్ధిని సాధించే సమయంలో తాత్కాలిక తాయిలాలతో, నిర్లక్ష్యపూరిత చర్యలతో యూపీయే ప్రభుత్వం ఖజానాను దివాళాతీయించిందని, చివరిదశలో ద్రవ్యలోటును కట్టడికి చర్యలు ప్రారంభించిందని, వాటిని కొనసాగించి ద్రవ్యలోటును గతంలోని 4.5శాతానికి మించకుండా ప్రస్తుత బడ్జెట్‌లో చర్యలు తీసుకోవటం ఆహ్వానించదగ్గ పరిణామమన్నారు. ఈ లోటుని వచ్చే మూడేళ్లలో 3శాతానికి తగ్గిస్తామని చెబుతున్నా, అందుకు ప్రాతిపదికగా చూపుతున్న పన్నుల ఆదాయం 19.7శాతం మేర ఉంటుందనటానికి ఆధారాలు కనిపించటం లేదన్నారు. వృద్ధి రేటు 5-6శాతం ఉన్నప్పుడు ఇది దాదాపు అసాధ్యమని, ద్రవ్యలోటు కట్టడి రోడ్‌మ్యాప్‌లో లెక్కల్లో అస్పష్టత కనిపిస్తోందని అన్నారు. మౌలిక సదుపాయాలు, ఉపాధి కల్పనకు దోహదం చేసే వస్తూత్పత్తి రంగాలకు రాయితీలు ఇవ్వటం, పెద్ద పరిశ్రమలలాగే చిన్న పరిశ్రమలకు ప్రోత్సాహకాలివ్వటం స్వాగతించదగ్గవన్నారు. పన్ను రాయితీల్ని పెంచి పొదుపును ప్రోత్సహించేందుకు ప్రకటించిన చర్యలు అవసరమైనవన్నారు. పెట్టుబడి ఏదైనా పెట్టుబడేనని, అందువల్ల మనదేశంలో ఉద్యోగాలను పెంచే విదేశీ పెట్టుబడులను పెద్దఎత్తున ప్రోత్సహించాలన్న నిర్ణయం కూడా అభినందనీయమన్నారు. రాష్ట్ర విభజన సమయంలో తెలుగు వారికి చట్టపరంగా, పార్లమెంటులో ఇచ్చిన హామీల్ని నెరవేరుస్తానని విస్పష్టంగా ప్రకటించటం, హార్టికల్చర్, వ్యవసాయ వర్సిటీలు, ఐఐటీ, ఎయిమ్స్ వంటి సంస్థల ఏర్పాటు వంటివి ఆహ్వానించదగ్గవన్నారు.

ఇదేసమయంలో ఎన్నో అస్పష్టతలు, ప్రమాదకర తప్పిదాలు బడ్జెట్‌లో కనిపించాయని జేపీ అన్నారు. ద్రవ్యలోటే కాకుండా ప్రభుత్వ రోజు వారీ ఆదాయం, ఖర్చు మధ్య కూడా తీవ్ర అసమతుల్యత నెలకొంటోందని, ఈ నేపథ్యంలో ఈ ఏడాది సుమారు 3లక్షల కోట్లకు చేరనున్న ఆహారం, చమురు, గ్యాస్, ఇంధనం సబ్సిడీలను ఎలా అర్హులైన పేదలకు మాత్రమే అందేలా సరిచేస్తారో ఆర్థికమంత్రి స్పష్టంగా చెప్పలేదన్నారు. వీటి మీద వేగిరం నిర్ణయం తీసుకోకపోతే గత యూపీయే ప్రభుత్వంలాగానే ఈ ప్రభుత్వం కూడా తయారవుతుందన్నారు. అలాగే ప్రభుత్వ రంగ బ్యాంకులకి రూ.2లక్షల 40వేల కోట్లు, ఇతర కేంద్రప్రభుత్వ సంస్థలకి రూ.2 లక్షల 48వేల కోట్లు పెట్టుబడుల్ని సమీకరిస్తామని హామీనిచ్చారని, ఇంత పెద్ద హామీని ఎలా నెరవేరుస్తారన్న స్పష్టతే ఇవ్వలేదన్నారు.

ఇక వ్యవసాయం, విద్య, ఆరోగ్యం విషయంలో గత ప్రభుత్వ ఘోరతప్పిదాల్నే కొనసాగిస్తున్న ప్రస్తుత ప్రభుత్వం వాటిని దిద్దుకునే ప్రయత్నాన్ని బడ్జెట్‌లో ఎక్కడా చేయలేదని జేపీ అన్నారు. దేశజనాభాలో 50- 60శాతం ప్రజలు ఆధారపడిన వ్యవసాయరంగం వాటా జాతీయోత్పత్తిలో 13.9శాతానికి తగ్గిపోయినా ఈ ప్రమాదకర పరిస్థితిని సరిదిద్దే సరైన చర్యలు లోపించాయన్నారు. ఉల్లి వంటి వ్యవసాయోత్పత్తులకు ధరలు తగ్గినప్పుడు పట్టించుకోని పాలకులు, కాస్త ధర పెరగ్గానే ఉల్లి, బంగాళదుంపల ఎగుమతులపై ఆంక్షల్ని విధించి, పనికిమాలిన నిత్యావసర చట్టం పరిధిలోకి తెచ్చి ఏదో చేస్తున్నామన్న భ్రమను కల్పించారన్నారు. ఏదో చేస్తున్నామన్న భ్రమను కల్పించటం తప్ప వీటివల్ల రైతులకు, ఇతర ప్రజలకు, దేశాభివృద్ధికీ ఏమాత్రం ప్రయోజనం చేకూరదన్నారు. అదేరీతిలో దేశంలో 62శాతం వంటనూనెను, 20 శాతం పప్పుదినుసులను దిగమతి చేసుకుంటున్నా వాటిని స్వదేశంలో ఉత్పత్తి చేసేలా మన రైతుల్ని ప్రోత్సహించేందుకు, ఆహారస్వావలంబన సాధించేందుకు, విదేశీమారక ద్రవ్యాన్ని ఆర్జించి ఆర్థికాభివృద్ధిని పెంచేందుకు చర్యలు లేవన్నారు. అత్యంత కీలకమైన ఆరోగ్యరంగంలో ఏవో మందుల గురించి మాట్లాడటం తప్ప బ్రిటన్ తరహాలో అందరికీ ఆరోగ్యాన్ని అందించే ఒక సమగ్ర జాతీయ మిషన్‌ని ప్రకటించే చొరవ చూపలేదన్నారు. ప్రభుత్వం, ప్రయివేటు తేడా లేకుండా ప్రాథమిక, ఉన్నత విద్యలో ప్రమాణాలు అధ్వాన్నంగా ఉండటం మనదేశానికి శాపంగా మారినా వాటిని సరిదిద్దే చర్యలపై ఎక్కడా ప్రస్తావన లేదన్నారు. ఏ అభివృద్ధి చెందిన దేశంలోనైనా బడ్జెట్, ఎన్నికలు అంటే పిల్లల చదువు, ఆరోగ్యం గురించే చర్చ ఉంటుందని, కానీ అలాంటి భావనేదీ బడ్జెట్ తయారీలో ఉన్నట్టు లేదన్నారు.

వచ్చే పదేళ్లలో పరిస్థితుల్ని సరిదిద్దుకోకపోతే 21వ శతాబ్దాన్ని కూడా భారత్ జారవిడుచుకుంటుందని ప్రజలు అస్పష్టంగా అర్థం చేసుకున్నారు కాబట్టే, ఉద్యోగాలు, ఆదాయం, ఆర్థిక ప్రగతి, పుట్టుకతో వివక్షను తొలగించటం తదితర మౌలిక మార్పుల కోసం ఈ ప్రభుత్వాన్ని ప్రజలు ఎన్నుకున్నారని, వారి అసాధారణ తీర్పుకి తగ్గట్టు వ్యవహరించేందుకు ప్రభుత్వం, పార్లమెంటు తగిన స్పష్టతతో వ్యవహరించి తప్పిదాల్ని సరిదిద్దుకోవాలని, సరైన రోడ్‌మ్యాప్‌ని వెలువరించాలని జయప్రకాష్ నారాయణ్ విజ్ఞప్తి చేశారు. ■

# ఆపరేషన్ జనాకర్ష్‌కి భిన్నంగా రైల్వే బడ్జెట్ : స్వాగతించిన లోక్‌సత్తా

“బాధ్యతారహిత జనాకర్షణ సంస్కృతికి స్వస్తి చెప్పి రవాణాలో మెరుగైన మౌలిక వసతులకు పునాది వేసేందుకు” కేంద్ర రైల్వే మంత్రి సదానంద గౌడ బడ్జెట్‌లో చిత్తశుద్ధితో చేసిన ప్రయత్నాన్ని లోక్‌సత్తా పార్టీ  స్వాగతించింది.

ఆర్థికాభివృద్ధిని వేగవంతం చేసి ఉద్యోగాలను సృష్టించాలన్న ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యాలను తాజా రైల్వే బడ్జెట్ స్థూలంగా ప్రతిబింబించిందని లోక్‌సత్తా పార్టీ జాతీయ అధ్యక్షుడు డా॥ జయప్రకాష్ నారాయణ్ అన్నారు.

గత ప్రభుత్వం దశాబ్దకాలంపాటు అనుసరించిన తాత్కాలిక ధోరణులను విడిచిపెట్టి, ప్రభుత్వ-ప్రయివేటు భాగస్వామ్యానికి, ప్రయివేటు పెట్టుబడులకు ప్రాధాన్యమిస్తూ, వ్యాపార, ఆచరణాత్మక దృష్టితో రైల్వే మంత్రి వ్యవహరించటం అభినందనీయమని జేపీ అన్నారు.

ట్రాక్‌లను మెరుగుపరిచి, హైస్పీడ్ రైళ్లను ప్రారంభించాలన్న రైల్వే మంత్రి చొరవ ఆహ్వానించదగ్గదని, అయితే బుల్లెట్ ట్రెయిన్లు విపరీత వ్యయంతో కూడినవైనందున వాటి ఏర్పాటుకు తగిన రద్దీ, ఎక్కువ ఛార్జీలను చెల్లించేందుకు ప్రయాణీకులు సిద్ధపడటం, ఆ స్తోమతు వారికి ఉండటం వంటి వాటన్నిటినీ పరిగణలోకి తీసుకోవాల్సి ఉందని జేపీ అన్నారు. ఈ నేపథ్యంలో జపాన్ వారి చేత సర్వే చేయించిన అనంతరం తక్కువ వ్యయంతో కూడిన అవకాశాలను పరిగణలోకి తీసుకోవాలన్న రైల్వే మంత్రి ఆలోచన హర్షణీయమన్నారు.

ప్రభుత్వ, ప్రయివేటు ట్రెయిన్ ఆపరేటర్ల మధ్య నిజమైన పోటీ నెలకొనటానికి వీలుగా ట్రాక్‌ను, సిగ్నలింగ్ వ్యవస్థను నిర్వహించేందుకు ఒక స్వతంత్ర ప్రతిపత్తిగల రైల్వే అథారిటీని ఏర్పాటు చేయాలని కూడా జేపీ సూచించారు.

రైల్వే బడ్జెట్‌లో మహారాష్ట్ర, కర్ణాటకపై దృష్టి పెట్టటాన్ని జేపీ ప్రస్తావిస్తూ, పాత వాసనలు అంత తేలిగ్గా పోవని వ్యాఖ్యానించారు. దేశాభివృద్ధికి కీలకమైన రైల్వేల వంటి రంగాలలో నిర్ణయాలు తీసుకునేటప్పుడు ప్రభుత్వం ఆర్థిక హేతుబద్ధత, లాభార్జన గురించి ఆలోచించాలి తప్ప జనాకర్షణకు లొంగకూడదని జయప్రకాష్ నారాయణ్ ఒక ప్రకటనలో అన్నారు. ■

# సాహసోపేత నిర్ణయాలు లేని కేంద్ర బడ్జెట్

**- డి.వి.వి.యస్. వర్మ**

దేశంలో కొలువు తీరింది కొత్త ప్రభుత్వం. అభివృద్ధి మీద, అవినీతి మీద మాటల తూటాలు పేల్చి మరీ నెగ్గిన ప్రభుత్వం ఇది. 60 ఏళ్ల అధోగతిని 60 నెలల్లో మార్చేస్తామని ప్రగల్భాలు పలికిన ప్రభుత్వం. అందుకే ప్రజలు ఈ తొలి బడ్జెట్ మీద కొండంత ఆశలు పెంచుకున్నారు. సామాన్యులు తమ జీవితాలకు వెలుగు ప్రసరిస్తుందనుకున్నారు. షేర్‌మార్కెట్‌లు సాహసోపేత నిర్ణయాలుంటాయని భావించాయి. సత్వరాభివృద్ధిని సాధించడం కోసం ఆర్థిక క్రమశిక్షణ తప్పదని, కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సి వస్తుందని ప్రకటించిన ప్రభుత్వం దానికి తగిన స్థాయిలో బడ్జెట్‌ను రూపొందించడంలో విఫలమైందనే చెప్పాలి. అందువల్లనే ఒక పక్క బడ్జెట్ ప్రసంగం సాగుతుంటే మరో పక్క షేర్ మార్కెట్‌లు కుప్పకూలాయి. అమ్మకాలను అర్థంతరంగా ఆపేయవలసి వచ్చింది. మొత్తం మీద ఈ బడ్జెట్ పాత మూసను ఛేదించలేదు. అదే చట్రంలో అక్కడక్కడా కొన్ని మెరుపులు పలుచోట్ల మరకలతో బడ్జెట్ ప్రసంగం సాగింది. ఎన్నికల వాగ్దానాల చుట్టూ చిల్లర పద్దుల చిట్టా చదవడానికి ఆర్థికమంత్రి ఆరు గ్లాసుల మంచినీళ్లు తాగారు. ఆశల్ని ఆకాశానికి పెంచి అంతకు తగ్గ అడుగులు వెయ్యకపోతే నిరాశ పెల్లుబుకడం సహజం.

పోతే ఒక దేశ బడ్జెట్‌ను ఆనాటి ప్రజల ఆకాంక్షలతో, పెంచుకున్న ఆశల కొలబద్దలతోనే చూడకూడదు. బడ్జెట్ దేశ ఆర్థికాభివృద్ధికి ఎలాంటి దిశానిర్దేశం చేస్తుందనేది పరిశీలించుకోవాలి.

2014-15 సంవత్సరానికి 17 లక్షల 94 వేల 892 కోట్ల రూపాయి ఖర్చుతో కూడిన బడ్జెట్‌ను కేంద్ర ఆర్థిక మంత్రి ప్రవేశపెట్టారు. ఇందులో రెవెన్యూఆదాయం 11 లక్షల 89 వేల 763 కోట్ల రూపాయలు కాగా రకరకాల అప్పుల రూపంలో మరో 6 లక్షల 5 వేల 129 కోట్ల రూపాయలు సేకరించబోతున్నారు. రెవెన్యూ లోటు, ద్రవ్యలోటు పరిమితుల్ని, పాటించడం, అన్ని బడ్జెట్లలోనూ పరిపాటి అయింది. అది ఆర్థిక క్రమశిక్షణకు ఒక కీలక అంశంగా గుర్తించబడింది. గత బడ్జెట్‌లో రెవెన్యూ లోటు 3.3 కాగా ప్రస్తుత బడ్జెట్‌లో దానిని 2.9కి తగ్గించనున్నట్లు, ద్రవ్యలోటును 4.6 శాతం నుండి 4.1 శాతానికి తగ్గించనున్నట్లు పేర్కొన్నారు. 2016-17 నాటికి ద్రవ్యలోటును 3 శాతానికి తగ్గించడం లక్ష్యంగా పేర్కొన్నారు.

రెవెన్యూ, ద్రవ్యలోటులను తగ్గించడం బడ్జెట్‌లో అంకెల మదింపుగానే వుంటే ఫలితాలు బాగా వుండవు. ఇంతవరకూ జరుగుతున్నట్లుగానే ఈ బడ్జెట్‌లోనూ అదే మదింపు కనిపిస్తున్నది. ఎందుకంటే ప్రణాళికా వ్యయానికి ప్రణాళికేతర వ్యయానికి మధ్య అంతరం అలాగే కొనసాగుతూ అంకెల్లో లోట్లు తగ్గింపు వల్ల ప్రయోజనం వుండదు. మొత్తం 17 లక్షల కోట్లు బడ్జెట్‌లో 12 లక్షల కోట్లు ప్రణాళికేతర వ్యయంగానూ ప్రణాళికావ్యయం 5 లక్షల 75 వేల కోట్లుగానూ వుంది. ఆర్థిక వ్యవస్థకు తలబరువుగా పరిణమించిన ప్రణాళికేతర వ్యయాన్ని తగ్గించే నిర్ణయాలు తీసుకోనంతకాలం నిజమైన అభివృద్ధి అందని ద్రాక్షగానే వుంటుంది.

ఈ బడ్జెట్‌లో కొన్ని సానుకూలమైన అంశాలున్నాయి. పారిశ్రామికాభివృద్ధిలో అత్యంత కీలకమైన తయారీరంగాన్ని గాడిలో పెట్టడానికి చిన్న, మధ్యతరహా పరిశ్రమలను ప్రోత్సహించడానికి ఈ బడ్జెట్ దోహదం చేస్తుంది. తక్కువ స్థాయి చదువుకున్న దేశంలో ఉపాధి అవకాశాలను నికరంగా కల్పించేది తయారీరంగం మాత్రమే. ఇందుకోసం సెజ్‌ల పునరుద్ధరణ, ఇండస్ట్రియల్ కారిడార్లు, అనుమతుల మంజూరుకు అవరోధాలు తొలగింపు, చిన్న, మధ్యతరగతి పరిశ్రమల పెట్టుబడుల స్థాయి పెంచడం, నైపుణ్యాలు గల శ్రమశక్తిని పెంచడం వంటి చర్యలు ఆహ్వానించదగినవి.

దీనికి తోడు మౌలిక సదుపాయాల రంగాలకు కేటాయింపులు పెంచడం ఈ క్రమాన్ని త్వరితం చేస్తుంది. 100 స్మార్ట్ పట్టణాల అభివృద్ధి, 37 వేల కోట్లుతో జాతీయ రహదారుల విస్తరణ, కొత్త విమానాశ్రయాల ఏర్పాటు, నౌకాశ్రయాల విస్తరణ చర్యలు దీనికి దోహదం చేస్తాయి. విద్యుత్ ఉత్పత్తికి అవసరమైన బొగ్గు సరఫరాకు విద్యుత్‌రంగంలో పెట్టుబడులకు తగిన ప్రాధాన్యతనివ్వడం కొంత ఊరట కలిగించే చర్యగా భావించాలి. అలాగే పారిశ్రామిక

# Union Budget at a Glance (2014-15)

(करोड़ रुपए) (In crore of Rupees)

| | 2012-2013 वास्तविक Actuals | 2013-2014 बजट अनुमान Budget Estimates | 2013-2014 संशोधित अनुमान Revised Estimates | 2014-2015 बजट अनुमान Budget Estimates |
|---|---|---|---|---|
| 1. Revenue Receipts | 879232 | 1056331 | 1029252 | 1189763 |
| *2. Tax Revenue (net to centre)* | *741877* | *884078* | *836026* | *977258* |
| *3. Non-Tax Revenue* | *137355* | *172252* | *193226* | *212505* |
| 4. Capital Receipts (5+6+7)[$] | 531140 | 608967 | 561182 | 605129 |
| *5. Recoveries of Loans* | *15060* | *10654* | *10802* | *10527* |
| *6. Other Receipts* | *25890* | *55814* | *25841* | *63425* |
| *7. Borrowings and other liabilities ** | *490190* | *542499* | *524539* | *531177* |
| 8. Total Receipts (1+4)[$] | 1410372 | 1665297 | 1590434 | 1794892 |
| 9. Non-Plan Expenditure | 996747 | 1109975 | 1114902 | 1219892 |
| *10. On Revenue Account of which,* | *914306* | *992908* | *1027689* | *1114609* |
| *11. Interest Payments* | *313170* | *370684* | *380066* | *427011* |
| *12. On Capital Account* | *82441* | *117067* | *87214* | *105283* |
| 13. Plan Expenditure | 413625 | 555322 | 475532 | 575000 |
| *14. On Revenue Account* | *329208* | *443260* | *371851* | *453503* |
| *15. On Capital Account* | *84417* | *112062* | *103681* | *121497* |
| 16. Total Expenditure (9+13) | 1410372 | 1665297 | 1590434 | 1794892 |
| *17. Revenue Expenditure (10+14)* | *1243514* | *1436169* | *1399540* | *1568111* |
| *18. Of Which, Grants for creation of Capital Assets* | *115710* | *174633* | *138228* | *168104* |
| *19. Capital Expenditure (12+15)* | *166858* | *229129* | *190894* | *226781* |
| 20. Revenue Deficit (17-1) | 364282 | 379838 | 370288 | 378348 |
| | ***(3.6)*** | ***(3.3)*** | ***(3.3)*** | ***(2.9)*** |
| 21. Effective Revenue Deficit (20-18) | 248572 | 205205 | 232060 | 210244 |
| | ***(2.5)*** | ***(1.8)*** | ***(2.0)*** | **(1.6)** |
| 22. Fiscal Deficit {16-(1+5+6)} | 490190 | 542499 | 524539 | 531177 |
| | ***(4.8)*** | ***(4.8)*** | ***(4.6)*** | **(4.1)** |
| 23. Primary Deficit (22-11) | 177020 | 171814 | 144473 | 104166 |
| | ***(1.8)*** | ***(1.5)*** | ***(1.3)*** | ***(0.8)*** |

రంగం పుంజుకోడానికి కస్టమ్స్ డ్యూటీ, ఎక్సైజ్. ఆదాయ పన్నులపై రాయితీలు, ప్రోత్సాహకాలు ఆహ్వానించదగ్గవి.

అలాగే రాబడిని పెంచుకోవాలి. వస్తు-సేవల పన్నుల పద్ధతిని ప్రవేశపెడతామని ప్రకటించడం, స్వదేశీ, విదేశీ పెట్టుబడులను పలు రంగాలలో ఆకర్షించడానికి కొన్ని చర్యలు ప్రకటించారు. ఇవి సరిపోయేవి కాకపోయినా ఆర్థికవ్యవస్థ సత్వరాభివృద్ధి దిశను సూచిస్తున్నాయి.

దేశంలో ప్రజాపంపిణీ వ్యవస్థ, ఇంధనం, ఎరువులు, మీద వున్న 3 లక్షల కోట్ల సబ్సిడీ అర్హులకు అందించడానికి, వృధాభారాన్ని తగ్గించడానికి ఎలాంటి చర్యలు తీసుకోబోతున్నదీ ఆర్థిక మంత్రి ప్రస్తావించలేదు. ఒకవైపు ఆర్థికసర్వేలో ఈ సబ్సిడీలను నగదు బదిలీలుగా నేరుగా లబ్ధిదారులకు అందించే క్రియను ప్రారంభించాలని సూచించింది. కాని బడ్జెట్ ప్రసంగంలో వ్యయ నిర్వహణ కమిషన్‌ను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించి ఊరుకున్నారు. ద్రవ్యలోటును తగ్గించడానికి నిర్దిష్టమైన చర్యలు ప్రతిపాదించకపోగా కేవలం 20 శాతం అదనపు పన్ను రాబడి అంచనాల మీదే ఆధారపడినట్లు కనిపిస్తున్నది.

పైగా ప్రభుత్వరంగ బ్యాంకులలో పెట్టుబడుల సమతూకాన్ని సాధించడానికి 2.40 లక్షల కోట్లు అవసరం వుందని దానిని ప్రభుత్వరంగ సంస్థల ద్వారా సమకూరుస్తామన్న ప్రకటన హాస్యాస్పదంగా వుంది.

వ్యవసాయ రంగంలో సమస్యల్ని ఎదుర్కొనడానికి తగిన చర్యలేవీ ఈ బడ్జెట్‌లో కనిపించడం లేదు. జాతీయ స్థూల ఉత్పత్తిలో 14 శాతంగా వున్న వ్యవసాయరంగం మీద దాదాపు 55 శాతం ప్రజలు ఆధారపడి వున్నారు. ఈ జనాభాకు వ్యవసాయేతర ఉపాధి కల్పన చెయ్యడానికి, వ్యవసాయాన్ని లాభసాటి చెయ్యడానికి అవసరమైన చొరవలను ఈ బడ్జెట్ దాటవేసింది. దేశ, విదేశాలలో ఎక్కడైనా రైతులు ఉత్పత్తుల్ని అమ్ముకునే స్వేచ్ఛ కల్పించాలని ఆర్థిక సర్వే సూచించింది. దానికి అనుగుణంగా దేశాన్ని ఒకే మార్కెట్‌గా ఆంక్షలు లేని మార్కెట్‌గా రూపొందించే చర్యలు తీసుకోకపోగా ఉల్లిపాయలు, బంగాళాదుంపలు ఎగుమతుల్ని నిషేధించాలని తలపెట్టింది. పప్పుధాన్యాలు, నూనె గింజల పంటలకు ప్రోత్సాహాన్ని ఇవ్వడానికి వీలుగా వీటిపై దిగుమతి సుంకాలు పెంచే చర్యలను ఆ రాబడిని రైతులకు ప్రోత్సాహకాలు ఇచ్చే ప్రయత్నం చెయ్యలేదు.

వ్యవసాయ రంగానికి అవసరమైన పెట్టుబడులను, మౌలిక సదుపాయాల పెంపుదలను దోహదం చేసేరీతిలో రిటైల రంగంలో ఎఫ్.డి.ఐ.లను తిరస్కరించే ధోరణిని చేపట్టింది. జాతీయ ఉపాధి హామీపథకాన్ని వ్యవసాయానికి అనుసంధానించే అంశంపై స్పష్టతను ఇవ్వలేదు. కో-ఆపరేటివ్‌ల అప్పులు వడ్డీ రాయితీలకు తీసుకున్న అరకొర చర్యలు తప్ప వ్యవసాయాధారిత పరిశ్రమల మీద దృష్టి సారించలేదు. జి.డి.పిలో 14 శాతాన్ని 50 శాతం ప్రజలు పంచుకునే దయనీయ స్థితిని గుణాత్మకంగా మార్చే చర్యలు ఈ బడ్జెట్‌లో లేవు. రైతులకు స్వామినాథన్ సిఫారసు మేరకు వాస్తవిక ఖర్చులకు అదనంగా 50 శాతం కలిపి మద్దతు ధర ప్రకటిస్తామన్న వాగ్దానం అలాగే వుండిపోయింది.

## విస్మరించబడిన విద్య - ఆరోగ్యరంగాలు

ప్రపంచ మానవాభివృద్ధి సూచికలో 187 దేశాలలో భారత్ స్థానం 134 నుండి 136కు దిగజారిందని ఆర్థిక సర్వే పేర్కొంది. ఈ నేపథ్యంలో మంచి ప్రమాణాల విద్యను అందించడానికి, అందరికి ఆరోగ్యసేవలు అందే ఏర్పాట్లు దిశగా చర్యలు వుంటాయని భావించిన వారికి ఈ బడ్జెట్ ఆశాభంగం చేసింది. సర్వశిక్షాఅభియాన్ నిధులు కేటాయించడం తప్ప విద్యా ప్రమాణాలు పెంచే చర్యలు చేపట్టలేదు.

అలాగే వైద్యరంగంలో కొన్ని ఎయిమ్స్‌ల ఏర్పాటు, కొన్ని ప్రభుత్వ కళాశాలల ఏర్పాటు తప్ప అట్టడుగు స్థాయిలో అందరికీ వైద్యసేవలు అందే నిర్దిష్ట చర్యలు ప్రతిపాదించలేదు. అందరికీ ఆరోగ్యంలో భాగంగా ఉచిత మందుల పంపిణీ, ఉచిత పరీక్షా సేవలను ప్రతిపాదించి సరిపెట్టుకున్నారు. మొత్తంమీద మానవాభివృద్ధి అంశాలకు తగిన ప్రాధాన్యత లభించలేదు.

అలాగే కేంద్రప్రభుత్వం ఆధ్వర్యంలో సాగే మూడు నాలుగు వందల సంక్షేమ పథకాలను క్రమబద్ధం చేసి అర్థవంతంగా వినియోగించడానికి బదులు కొత్త ఆర్థిక మంత్రి మరికొన్ని చిల్లర పథకాలను వాటికి జతచేశారు.

అభివృద్ధి రంగాల మీద, ఆర్థిక క్రమశిక్షణ మీద సాహసోపేత నిర్ణయాలకు బదులు ఒక కలగూరగంపగా, పాత బాణీలో కొత్త పలుకుల బడ్జెట్‌గా మిగిలింది. ■

## Expenditure

(In crore of Rupees)

| | 2012-2013 वास्तविक Actuals | 2013-2014 बजट अनुमान Budget Estimates | 2013-2014 संशोधित अनुमान Revised Estimates | 2014-2015 बजट अनुमान Budget Estimates |
|---|---|---|---|---|
| 1. NON-PLAN EXPENDITURE | | | | |
| A. Revenue Expenditure | | | | |
| 1. Interest Payments and Prepayment Premium | 313170 | 370684 | 380066 | 427011 |
| 2. Defence Services | 111277 | 116931 | 124800 | 134412 |
| 3. Subsidies | 257079 | 231084 | 255516 | 260658 |
| 4. Grants to State and U.T. Governments | 47996 | 76981 | 61617 | 69936 |
| 5. Pensions | 69479 | 70726 | 74076 | 81983 |
| 6. Police | 37285 | 40895 | 43148 | 46390 |
| 7. Assistance to States from National Disaster Response Fund (NDRF) | 2810 | 4800 | 4650 | 5050 |
| 8. Other General Services (Organs of State, tax collection, external affairs etc.) | 21759 | 22903 | 23058 | 26401 |
| 9. Social Services (Education, Health, Broadcasting etc.) | 21168 | 23114 | 25438 | 25324 |
| 10. Economic Services (Agriculture,Industry, Power, Transport, Communications, Science & Technology, etc.) | 22210 | 24334 | 25459 | 26797 |
| 11. Postal Deficit | 5386 | 6717 | 5880 | 6908 |
| 12. Expenditure of Union Territories without Legislature | 4269 | 4395 | 4442 | 4468 |
| 13. Amount met from National Disaster Response Fund (NDRF) | -2810 | -4800 | -4650 | -5050 |
| 14. Grants to Foreign Governments | 3228 | 4144 | 4188 | 4321 |
| *Total Revenue Non-Plan Expenditure* | *914306* | *992908* | *1027688* | *1114609* |
| B. Capital Expenditure | | | | |
| 1. Defence Services | 70499 | 86741 | 78872 | 94588 |
| 2. Non-Plan Capital Outlay | 7643 | 30131 | 7804 | 10039 |
| 3. Loans to Public Enterprises | 435 | 417 | 559 | 653 |
| 4. Loans to State and U.T. Governments | 3406 | 80 | 83 | 83 |
| 5. Loans to Foreign Governments | 700 | ... | 158 | 158 |
| 6. Others | -242 | -302 | -262 | -238 |
| *Total Capital Non-Plan Expenditure* | *82441* | *117067* | *87214* | *105283* |
| Total Non-Plan Expenditure | 996747 | 1109975 | 1114902 | 1219892 |

# Resources Transferred to State and U.T. Governments

(In crore of Rupees)

| | | 2012-2013 वास्तविक Actuals | 2013-2014 बजट अनुमान Budget Estimates | 2013-2014 संशोधित अनुमान Revised Estimates | 2014-2015 बजट अनुमान Budget Estimates |
|---|---|---|---|---|---|
| **1** | **States' share of taxes and Duties** | **291547** | **346992** | **318230*** | **382216** |
| **2** | **Non-Plan Grants & Loans** | **51402** | **77060** | **61700** | **70019** |
| | *Grants* | *47996* | *76980* | *61617* | *69936* |
| | *Loans* | *3406* | *80* | *83* | *83* |
| **3** | **Central Assistance for State & UT (with Legislature) Plans** | **101825** | **127802** | **111313** | **329712** |
| | *Grants* | *91172* | *116802* | *100313* | *317712* |
| | *Loans* | *10653* | *11000* | *11000* | *12000* |
| **4** | **Assistance for Central and Centrally Sponsored Schemes** | **41289** | **43776** | **39836** | **5851** |
| | *Grants* | *41289* | *43776* | *39836* | *5851* |
| | *Loans* | ... | ... | ... | ... |
| **5** | **Total Grants & Loans (2+3+4)** | **194516** | **248638** | **212849** | **405582** |
| | *Grants* | *180457* | *237558* | *201766* | *393499* |
| | *Loans* | *14059* | *11080* | *11083* | *12083* |
| **6** | **Less-Recovery of Loans & Advances** | **9511** | **8548** | **8586** | **8832** |
| **7.** | **Net Resources transferred to State and UT Governments (1+5-6)** | **476552** | **587082** | **522493** | **778966** |
| | *Of Which* | | | | |
| | *7.1 State Governements* | *470686* | *583809* | *519593* | *774799* |
| | *7.2 UT Governments* | *5866* | *3273* | *2900* | *4167* |
| ***In addition -*** | | | | | |
| *(1)* | *Direct release of Central assistance for State/UT Plans to implementing agencies (MPLADS)* | *3722* | *3955* | *3955* | *3950* |
| *(2)* | *Direct release under Central Plan to State/ District level autonomous bodies/implementing agencies $* | *104971* | *143040* | *107015* | ... |
| *(3)* | *Investments made from National Small Savings Fund in Special State Government Securities* | *32617* | *17200* | *33899* | *23562* |

# తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ లను నిరుత్సాహపరిచిన రైల్వే బడ్జెట్

- రెండు హైస్పీడ్ రైళ్లు అయిదు కొత్త రైళ్ల ప్రకటన
- విజయవాడ నుంచి న్యూఢిల్లీకి రోజూ ఏపీ ఎక్స్‌ప్రెస్
- నివేదిక తరవాతే ప్రత్యేక జోన్ ఏర్పాటు పరిశీలన
- పెండింగు ప్రాజెక్టుల పూర్తికి సమన్వయ కమిటీ
- వ్యాగన్, కోచ్ ఫ్యాక్టరీల మాటే లేదు

రైల్వే బడ్జెట్టు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ఆశలపల్లకీలను ఆశించిన స్థాయిలో మోసుకురాలేదు. సౌకర్యాల పరంగా భారీగా అంచనాలు వేసుకున్న అధికారులు, ప్రయాణికులను ఇది ఒకింత నిరుత్సాహపరిచింది. పార్లమెంటులో రైల్వేమంత్రి సదానంద గౌడ ప్రవేశపెట్టిన ఈ బడ్జెటు ద్వారా పెద్దగా ఒరిగిందేం లేదన్న అభిప్రాయం వినిపిస్తోంది. రెండు హైస్పీడు రైళ్లతో పాటు ఆంధ్రప్రదేశ్ నుంచి న్యూఢిల్లీకి ఏపీ ఎక్స్‌ప్రెస్ పేరుతో మరో రైలును కేటాయించింది. కొన్నేళ్లుగా నత్తనడకన సాగుతున్న ప్రాజెక్టుల నిర్మాణానికి కేవలం రూ. 1,159 కోట్లను కేటాయించింది. రెండు రాష్ట్రాల్లో పెండింగు ప్రాజెక్టుల ప్రాధామ్యాలను నిర్ధారించడానికి ఉన్నత స్థాయి సమన్వయ కమిటీ ఏర్పాటుకు నిర్ణయించింది. కాజీపేటను డివిజన్‌గా ప్రకటించే విషయంలో తెలంగాణ రాష్ట్రానికి నిరాశే మిగిలింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కొత్త రైల్వే జోన్ ఏర్పాటు విషయంలో మరింత కొంత కాలం వేచిచూడక తప్పని పరిస్థితి నెలకొంది. వజ్ర చతుర్భుజి పథకంలో రాష్ట్రానికి ప్రత్యక్ష ప్రమేయం లేకపోయినా రెండు రైళ్లకు ఆంధ్రప్రదేశ్ మీదుగా వెళ్లే అవకాశం మాత్రం కల్పించింది. కొన్నేళ్లుగా ఎదురుచూస్తున్న హైదరాబాద్ ఎంఎంటీఎస్ రెండో దశ విస్తరణకు మార్గం సుగమమం చేసింది. ఈ బడ్జెటులో రూ. 20 కోట్లను కేటాయించింది. దక్షిణ మధ్య రైల్వే పరిధిలో 11 రైళ్లను ప్రకటించింది. వాటిలో నూతన రైళ్లు అయిదు కాగా మరో ఆరు బండ్లు రెండు రాష్ట్రాల మీదుగా రాకపోకలు సాగించేవి.

### రెండు హైస్పీడ్ రైళ్లు

దక్షిణ మధ్య రైల్వే పరిధిలో రెండు హైస్పీడ్(సెమీ బుల్లెట్) రైళ్లను రైల్వే మంత్రిత్వ శాఖ ప్రతిపాదించింది. వీటిలో ఒకటి ఆంధ్రప్రదేశ్ మీదుగా, మరొకటి తెలంగాణ రాష్ట్రం నుంచి రాకపోకలు సాగించనున్నాయి. చెన్నై నుంచి హైదరాబాద్‌కు ఒక రైలు కాగా, నాగ్‌పూర్ నుంచి సికింద్రాబాద్‌కు మరో రైలును ప్రతిపాదించారు. రైల్వే శాఖ తొలిసారిగా హైస్పీడ్ రైళ్లకు అధిక ప్రాధాన్యం ఇచ్చింది. ప్రత్యేక నెట్‌వర్క్ ఏర్పాటుకు నిర్ణయించింది. ఈ క్రమంలోనే రెండు మార్గాల్లో హైస్పీడ్ రైళ్లకు ప్రతిపాదనలు చేశారు.

### విజయవాడ నుంచి ఢిల్లీకి ఏపీ ఎక్స్‌ప్రెస్

ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడ నుంచి న్యూఢిల్లీకి రోజూ నడిచేలా ఏసీ రైలును ప్రకటించారు. వాస్తవానికి ప్రస్తుతం హైదరాబాద్ నుంచి న్యూఢిల్లీకి ఏపీ ఎక్స్‌ప్రెస్ పేరుతో రైలు నడుస్తోంది. రాష్ట్ర విభజన నేపథ్యంలో విజయవాడ నుంచి న్యూఢిల్లీకి నడపాలని నిర్ణయించిన రైలుకూ ఏపీ ఎక్స్‌ప్రెస్ అని పేరు పెట్టారు. ప్రస్తుతం హైదరాబాద్ నుంచి నడిచే ఏపీ ఎక్స్‌ప్రెస్ రైలును టీజీ ఎక్స్‌ప్రెస్‌గా మార్చే అవకాశం ఉందని రైల్వే అధికారులు అభిప్రాయపడుతున్నారు.

### నివేదిక తర్వాతే విభజన వ్యవహారం

రాష్ట్ర విభజన బిల్లు ప్రతిపాదించిన ప్రత్యేక రైల్వే జోన్ ఏర్పాటు వ్యవహారంపై మంత్రి నామమాత్రంగా ప్రస్తావించారు. దానిపై అధ్యయనానికి అధికారులతో ఓ కమిటీని రైల్వే బోర్డు నియమించింది. వివిధ వర్గాలను నుంచి ఆ కమిటీ సమాచారం సేకరిస్తోంది. అక్కడి నుంచి నివేదిక అందాక ప్రత్యేక రైల్వే జోన్ ఏర్పాటుపై సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తామని మంత్రి ప్రకటించారు. ఎక్కడ అన్నది ఖరారు చేయకున్నా జోన్ ఏర్పాటుపై ఈ బడ్జెటులోనే అధికారిక ప్రకటన వస్తుందని పలువురు భావించారు. కానీ, జరిగింది వేరు.

### ఫ్యాక్టరీల వూసేదీ

కాజీపేటలో ఏర్పాటు చేస్తామన్న వ్యాగన్ ఫ్యాక్టరీ, కోచ్ ఫ్యాక్టరీల వూసే బడ్జెటులో లేకపోవటంతో విస్తుపోవటం ప్రజల

వంతు అయింది. వ్యాగన్ ఫ్యాక్టరీ నిర్మాణానికి రైల్వే మంత్రిత్వ శాఖ రెండేళ్ల కిందటే ప్రకటించింది. అందుకోసం కేటాయించిన స్థలంలో నెలకొన్న వివాదాలు ఇటీవల కొలిక్కి వచ్చాయి. నిర్మాణ పనులకు అనుకూలంగా జిల్లా యంత్రాంగం స్థలాన్ని సిద్ధం చేసింది. ఇటీవల తెలంగాణ సీఎంకేసీఆర్ పెండింగులో ఉన్న రైల్వే ప్రాజెక్టులపై అధికారులతో నిర్వహించిన సమీక్ష సందర్భంగా వ్యాగన్ ఫ్యాక్టరీ వ్యవహారం చర్చకు వచ్చింది. భూమిని అప్పగించేందుకు సిద్ధంగా ఉన్నట్లు జిల్లా యంత్రాంగం స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో ఈ బడ్జెటులో నిధుల కేటాయింపు ఉంటుందని అధికారులూ భావించారు. అయినా బడ్జెటులో ఎక్కడా దీని ప్రస్తావన లేదు! రాష్ట్ర పునర్విభజన బిల్లులో కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణం చేపడతామని పేర్కొన్నారు. వాస్తవానికి దేశం మొత్తం మీద కోచ్‌ల తయారీ కర్మాగారాలు దేశంలో రెండు చోట్లే ఉన్నాయి. దీంతో డిమాండ్ మేరకు కోచ్‌ల నిర్మాణాన్ని ప్రస్తుతం చేపట్టలేని పరిస్థితి. మూడో ఫ్యాక్టరీ ఏర్పాటు ద్వారా కోచ్‌ల తయారీని పెంచాలన్న రైల్వే బోర్డు యోచనగా ఉంది. ఈ బడ్జెటులో ఆ అంశం ప్రస్తావనకు కూడా రాలేదు.

**సర్వేలు లేవు... కొత్త మార్గాలు లేవు**

తాజా రైల్వే బడ్జెటులో ద.మ.రైల్వే పరిధిలో నూతన మార్గాలు, వాటిని నిర్మాణానికి అధ్యయనాలు ఏవీ లేకపోవటం గమనార్హం. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు పలు కొత్త మార్గాలను కోరాయి. రైల్వే బడ్జెటులో మాత్రం వాటి ప్రస్తావనే లేకపోయింది. పెండింగులో ఉన్న నిజామాబాద్-పెద్దపల్లి, ఎర్రగుంట్ల-నంద్యాల మార్గాలను పూర్తి చేసేందుకు మాత్రం నిధులు మంజూరుచేసింది.

**మూలనపడ్డ ప్రాజెక్టులకు**

తెలంగాణ-ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన 29 ప్రాజెక్టులు కొన్నేళ్లుగా పెండింగులో ఉన్నాయి. వీటిని పూర్తి చేయటానికి రూ. 20,680 కోట్ల అవసరమని అంచనా వేశారు. ఆయా ప్రాజెక్టులు ఎంత కాలం నుంచి పెండింగులో ఉన్నాయి? అందుకు కారణాలు? వాటిని పూర్తిచేసేందుకు వ్యూహం ఏమిటి? ఎప్పటిలోగా పూర్తి చేయాలి? తదితరాంశాలపై వాటి ప్రాధామ్యాలను నిర్ధారించాక చేపట్టాలని రైల్వేశాఖ యోచిస్తోంది. ఇందుకోసం ఓ కమిటీని వేయనున్నట్లు రైల్వే మంత్రి సదానందగౌడ బడ్జెటు సందర్భంగా ప్రకటించారు. రైల్వే, రాష్ట్ర ప్రభుత్వాల ప్రతినిధులతో ఈ కమిటీ త్వరలో ఏర్పాటు కానుంది. ■

## రైల్వే బడ్జెట్టులో దక్షిణ మధ్య రైల్వేకు లభించిన వరాలు...

### హైస్పీడ్ రైళ్లు...

★ చెన్నై - హైదరాబాద్
★ నాగ్‌పూర్ - సికింద్రాబాద్

### ప్రీమియం రైళ్లు...

★ సికింద్రాబాద్ నుంచి హజ్రత్ నిజాముద్దీన్ (ఢిల్లీ)

### ద.మ. రైల్వే మీదుగా వెళ్లే ప్రీమియం రైళ్లు

★ షాలిమార్ - చెన్నై
★ జైపూర్ - మధురై
★ కామాఖ్యా(గౌహతి) - బెంగళూరు

### ఏసీ రైలు

★ విజయవాడ నుంచి న్యూఢిల్లీ (రోజూ)

### ఎక్స్‌ప్రెస్ రైళ్లు...

★ విశాఖపట్నం నుంచి చెన్నై(వారానికి ఓసారి)
★ పారదీప్ నుంచి విశాఖపట్నం
★ ముంబయి నుంచి బల్హార్ష మీదుగా కాజీపేట
★ బీదర్ ముంబయి(వారానికి ఓసారి)
★ హెచ్.ఎస్.నాందేడ్ నుంచి బికనీర్(వారానికి ఓసారి)
★ అహ్మదాబాద్ నుంచి చెన్నై(వారానికి రెండు సార్లు)
★ టాటానగర్ నుంచి బెంగళూరు(బయ్యప్పణహళ్లి) (వారానికి ఓసారి)

# రైల్వే సౌకర్యాల కల్పనలో ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యం

## రైల్వే మంత్రి సదానందగౌడ బడ్జెట్ ప్రసంగం

- రైల్వే మౌలిక వసతుల్లోకి ఎఫ్‌డీఐలు
- రైల్వే సంస్కరణలకు జెండా
- ఆన్‌లైన్లో ప్లాట్‌ఫాం, జనరల్ టికెట్లు
- ఎంపిక చేసిన రైళ్లలో వై-ఫై సేవలు
- 9 మార్గాల్లో హైస్పీడ్ రైళ్లతో వజ్ర చతుర్భుజి ప్రాజెక్టు
- 58 కొత్త రైళ్లు
- పార్శిళ్ల తరలింపునకు ప్రత్యేక టెర్మినళ్లు
- పాలు, పండ్లు, కూరగాయల రవాణా శీతలీకరణ
- వార్షిక ప్రణాళిక అత్యధికంగా రూ.65,445 కోట్లు



పట్టాలు తప్పిపోతున్న రైలు బండిని గాడిన పెట్టాలని మోడీ ప్రభుత్వం నిర్ణయించింది. తరిగిపోతున్న రాబడితో ప్రజల ఆకాంక్షలను నెరవేర్చలేమని గుర్తించింది. ఛార్జీలు పెంచుకుంటూ పోవడమే పరిష్కారం కాదని, అభివృద్ధికి కావాల్సిన పెట్టుబడులకు సంస్కరణలే మందు అని తీర్మానించింది. లోక్‌సభలో తొలి రైల్వే బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన రైల్వేశాఖ మంత్రి సదానందగౌడ.. ఆ శాఖ ప్రస్తుత పరిస్థితిని వివరిస్తూ కొన్ని కఠోర వాస్తవాలను కుండబద్దలు కొట్టినట్లు చెప్పారు. రైల్వే నుంచి అద్భుత ప్రమాణాలు ఆశించాలంటే భారీ ఎత్తున నిధులు అవసరమని, అందుకు విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు, ప్రభుత్వ–ప్రైవేటు భాగస్వామ్యం తప్పదని తేల్చిచెప్పారు. తక్షణం దిద్దుబాటు చర్యలకు ఉపక్రమించాల్సిందేనని స్పష్టం చేశారు. కొత్తగా 58 రైళ్లను ప్రతిపాదించిన సదానంద గౌడ.. ప్రయాణికుల సౌకర్యాలు, సురక్షిత ప్రయాణం, ప్రాజెక్టులను సకాలంలో పూర్తి చేయడం, స్టేషన్లను, రైళ్లను పరిశుభ్రంగా ఉంచడం తమ ప్రాధాన్యాలని చెప్పారు.



# దేశ ఆర్థిక స్థితి ఆశాజనకంగా లేదు

## 2013-14 ఆర్థిక సర్వేలోని ముఖ్యాంశాలు....

కేంద్ర ఆర్థిక సర్వే 2013-14

*ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 5.4-5.9 శాతం వృద్ధిరేటుతోనే సరిపెట్టుకోవాల్సి ఉంటుందని కేంద్ర ఆర్థికమంత్రి అరుణ్ జైట్లీ లోక్‌సభలో ప్రవేశపెట్టిన ఆర్థిక సర్వే స్పష్టంచేసింది. ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి కూడా అంత ఆశాజనకంగా లేదని, కట్టుదిట్టమైన సంస్కరణల అమలు తప్పనిసరని తేల్చిచెప్పింది. పన్నుల రంగంలో హేతుబద్ధమైన మార్పులతో పాటు పారిశ్రామిక రంగాన్ని ప్రోత్సహించే చర్యలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి, విద్యుత్తు సంస్థలను బలోపేతం చేయటం కూడా అవసరమని అభిప్రాయపడింది. ఎఫ్ఆర్‌బీఎం చట్టాన్ని (ఫిస్కల్ రెస్పాన్సిబిలిటీ అండ్ బడ్జెట్ మేనేజ్‌మెంట్ యాక్ట్) మరింత పటిష్ఠం చేయాల్సి ఉందనీ పేర్కొంది. అలాగే ఉత్తమ అకౌంటింగ్ విధానాలను అనుసరించాలని, పారదర్శకతను పాటించాలని సూచించింది. మొత్తమ్మీద ఆర్థిక సర్వే కేంద్రంలోని కొత్త ప్రభుత్వానికి భారీ కార్యాచరణ ప్రణాళికనే నిర్దేశించింది. ఆర్థిక సర్వేను ప్రవేశపెట్టిన తర్వాత అరుణ్ జైట్లీ మాట్లాడుతూ మన ఆర్థిక స్థితి ఎలా ఉందో ఇది తేల్చి చెప్పిందని, దిద్దుబాటు చర్యలు చేపట్టాల్సిన అవసరముందని వ్యాఖ్యానించటం దీన్నే సూచిస్తోంది. ద్రవ్యోల్బణాన్ని ఇంకా తగ్గించుకోవాలని, ఆర్థికలోటును వచ్చే రెండేళ్ల వ్యవధిలో కనిష్ఠ స్థాయికి తీసుకురావాలనీ ఆయన అభిప్రాయపడ్డారు.*

*ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి 4.1% లోటు ఉండొచ్చని గత ప్రభుత్వం అంచనా వేయగా.. ప్రస్తుతపరిస్థితుల్లో ఇది పెరిగే అవకాశముందని నిపుణులు విశ్లేషిస్తున్నారు. అందుకే కొత్త ప్రభుత్వం కూడా ఈ బడ్జెట్‌లో లోటు లక్ష్యాన్ని 4.4-4.5 శాతంగా నిర్దేశించుకునే అవకాశం ఉందంటున్నారు. ఆర్థిక స్థిరీకరణకు రాయితీల భారాన్ని తగ్గించుకోవటం ఒక ప్రధాన మార్గమని, జీడీపీలో పన్నుల వాటాను కూడా గణనీయంగా పెంచుకోవాల్సిన అవసరముందని పేర్కొంటున్న ఆర్థిక సర్వేలోని ముఖ్యాంశాలు ఇవీ..*

### పన్ను సంస్కరణల్లో జీఎస్‌టీ కీలకం

ప్రభుత్వ పన్నుల ఆదాయం పెరగటానికి, పారదర్శకమైన పన్నుల విధానాన్ని ఆవిష్కరించటానికి వస్తు, సేవా పన్ను (జీఎస్‌టీ) దోహదపడుతుంది. ప్రస్తుతం ఉన్న పరోక్ష పన్నుల చట్టాల స్థానంలో జీఎస్‌టీని అమలు చేస్తే సమర్థవంతమైన పన్నుల విధానాన్ని ఆవిష్కరించినట్లు అవుతుంది. దీనివల్ల పోటీతత్వం పెరగటంతో పాటు ఎగుమతులకు ప్రోత్సాహం లభిస్తుంది. ప్రత్యక్ష, పరోక్ష పన్నుల విధానాలు సరళంగా ఉండటమే కాదు.. సమర్థంగా అమలు చేసేందుకు వీలుగానూ ఉండాలి. జీఎస్‌టీ అమలుతో రాష్ట్రాల ఆదాయాలు కూడా పెరుగుతాయి. విడివిడిగా ఒకో పారిశ్రామిక రంగానికి పన్ను రాయితీలు ఇచ్చే విధానాన్ని పరిహరించాలి. పన్నులు, వ్యయాలు, నియంత్రణ విధానాలకు సంబంధించి సంస్కరణలు అమలు చేస్తే అధిక వృద్ధిని సాధించొచ్చు.

### ద్రవ్యోల్బణం తగ్గొచ్చు

టోకు ధరల సూచీ (డబ్ల్యూపీఐ) ఆధారిత ద్రవ్యోల్బణం ఈ సంవత్సరాంతానికి తగ్గుముఖం పట్టొచ్చు. స్థిరమైన కనిష్ఠ స్థాయి ద్రవ్యోల్బణాన్ని సాధించేందుకు ప్రభుత్వం కృషి చేయాలి. దీనికి ఆర్థిక స్థిరీకరణ విధానాలే పరిష్కారం. వినియోగ ధరల సూచీ (సీపీఐ) ఆధారిత ద్రవ్యోల్బణం ఇప్పుడిప్పుడే తగ్గుతున్న సంకేతాలు వెలువడుతున్నాయి. ఈ ఆర్థిక సంవత్సరంలో డబ్ల్యూపీఐ ద్రవ్యోల్బణం 5.98 శాతంగా, సీపీఐ ద్రవ్యోల్బణం 9.49 శాతంగా ఉంటాయి. ఇవి నెమ్మదిగా తగ్గొచ్చు. రూపాయి మారక విలువ హెచ్చుతగ్గులు, అధిక ముడిచమురు ధర

ద్రవ్యోల్బణాన్ని పెంచే అవకాశముంది. దీనిపై రుతుపవనాలు కూడా ప్రభావం చూపుతాయి.

**"మౌలిక" అవరోధాలు తొలగించాలి**

ఉత్పత్తి రంగం నెమ్మదిగా కోలుకునే అవకాశముంది. మౌలిక సదుపాయాల పరంగా గల అవరోధాలను తొలగిస్తే పారిశ్రామికోత్పత్తి శరవేగంగా వృద్ధి చెందుతుంది. మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు నిధులు లభించాలంటే బలమైన "బాండ్ మార్కెట్" ను నిర్మించాల్సిన అవసరముంది. విద్యుత్తు సంస్థలను బలోపేతం చేయాలి. విద్యుత్తు ఛార్జీలను హేతుబద్ధీకరించాలి. బొగ్గు ఉత్పత్తిని పెంచే లక్ష్యంతో కోల్ ఇండియాను పునర్వ్యవస్థీకరించాలి. వాణిజ్య అవసరాల కోసం ప్రైవేటు కంపెనీలకు బొగ్గును తవ్వుకునే అవకాశం కల్పించాలి. పెట్టుబడుల వాతావరణాన్ని ప్రోత్సహించటానికి దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలి.

**ఇతర అంశాలు..**

- ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి వృద్ధిరేటు 5.4-5.9 శాతం మాత్రమే ఉండొచ్చు. అయితే 2015-16 నాటికిది 7-8 శాతానికి పెరిగే అవకాశముంది.
- ఈ సీజన్లో సకాలంలో రుతుపవనాలు రాకపోవటం, విదేశాల్లోని ఆర్థిక స్థితిగతులు వృద్ధిరేటుపై ప్రభావం చూపుతాయి.
- ఈ ఆర్థిక సంవత్సరంలో కరెంటు ఖాతా లోటును (సీఏడీ) 2.1 శాతానికి పరిమితం చేయాలి.
- పన్ను సంస్కరణలు తక్షణావసరం. జీఎస్టీని అమలు చేయాలి. ప్రస్తుతం అమల్లో ఉన్న ఐటీ చట్టాల స్థానంలో డీటీసీ (ప్రత్యక్ష పన్నుల స్మృతి) తీసుకురావాలి.
- ఎగుమతులు ఇంకా ఆశించిన స్థాయిలో పెరగలేదు. ఇరాక్ స్థితిగతులు ఇబ్బందికరం.
- పారిశ్రామికోత్పత్తి నెమ్మదిగా మరో రెండేళ్లకు కానీ కోలుకునే అవకాశం లేదు.
- మౌలిక సదుపాయాలు, ఇనుము-ఉక్కు, దుస్తులు, పౌర విమానయానం, గనుల రంగాల్లో ఇబ్బందులు అధికంగా ఉన్నాయి. బ్యాంకులకు మొండిబాకీలు పెరిగిపోయాయి, బ్యాంకు రుణాల నాణ్యత క్షీణించింది.
- మూలధన వ్యయాన్ని తగ్గించుకోవటం ఆర్థిక వ్యవస్థకు మంచిది కాదు.
- రాష్ట్రాల్లో అమల్లో ఉన్న ఏపీఎంసీ చట్టాలు ఆధునిక ఆర్థిక వ్యవస్థకు అవరోధాలుగా మారాయి. ఇది మార్కెట్‌ను గుప్పిట్లో పెట్టుకునే శక్తులు తయారయ్యేందుకు దోహదపడుతోంది.

**కొన్ని సానుకూలతలు**

- కరెంటు ఖాతా లోటు ఆశావహంగా ఉంది. 2012-13లో ఇది జీడీపీలో 4.7% కాగా.. 2013-14 నాటికి బాగా తగ్గి ఒక శాతానికి చేరుకుంది. మనదేశం వద్ద విదేశీ మారక ద్రవ్య నిల్వలు 2013 మార్చి నాటికి 292 బిలియన్ డాలర్లుండగా.. 2014 మార్చి నాటికి 304.2 బిలియన్ డాలర్లకు పెరిగాయి.
- 2013-14 లో బంగారం, వెండి దిగుమతులు 40% తగ్గి 33.4 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి.
- వచ్చే ఐదేళ్లలో 88,537 మెగావాట్ల విద్యుదుత్పత్తి సామర్థ్యాన్ని సాధించే అవకాశముంది.
- మనదేశం ఉత్పత్తి రంగంలో వెనుకంజలో ఉన్నప్పటికీ.. సేవల రంగంలో సత్తా చాటుతోంది. ప్రపంచవ్యాప్త సేవల విపణిలో 1990లో మనదేశం వాటా 0.6% కాగా.. 2013 నాటికిది 3.3 శాతానికి పెరిగింది.
- పేదరికం నిష్పత్తి 2004-05లో 37.2% ఉండగా.. 2011-12 నాటికి 21.9 శాతానికి తగ్గింది. ■

# మానవ అభివృద్ధి సూచీలో దిగజారిన భారత ర్యాంకు

- యువశక్తి ఉంది. ప్రభుత్వం నుంచి
- ఆర్థిక చేయూతా ఉంది. అయినా
- విద్యారంగంలో వెనకబాటే.
- ఆరోగ్యపరంగానూ అంతంతే.
- జీవన ప్రమాణాలూ గొప్పగా లేవు.
- వెరసి మానవ అభివృద్ధి సూచీలో
- దిగజారిపోయాం. ఎందుకీ పరిస్థితి?
- ఎక్కడుంది లోపం? దిద్దుబాటు చర్యలేమిటి?
- వీటన్నింటినీ విశ్లేషించింది ఆర్థిక సర్వే.

కేంద్ర ఆర్థిక సర్వే
2013-14



మానవ అభివృద్ధి సూచీ (హెచ్‌డీఐ) ర్యాంకింగ్‌లో భారత్ స్థానం దిగజారింది. ఆర్థిక సర్వే ఈ విషయాన్ని వెల్లడించింది. ఐక్యరాజ్య సమితి అభివృద్ధి కార్యక్రమం (యూఎన్‌డీపీ) రూపొందించిన హెచ్‌డీఐ వివరాలను ఈ నివేదికలో పొందుపరిచారు.

హెచ్‌డీఐను మూడు ప్రాథమిక పరామితుల ఆధారంగా నిర్ణయిస్తారు. 1. దీర్ఘకాలం ఆరోగ్యవంతమైన జీవితం గడపడం, 2.విద్యావంతులై, జ్ఞానవంతులై ఉండడం, 3. గౌరవప్రదమైన ఆర్థికప్రమాణాలతో జీవించడం. ఈ ప్రమాణాల ఆధారంగా 2012లో హెచ్‌డీఐలో భారత ర్యాంకు 136. 2011లో 134వ స్థానంలో ఉంది. అంటే రెండు స్థానాలు దిగజారింది.

అంతర్జాతీయంగా ఆర్థిక మందగమనం కొనసాగుతున్నా, ఆ ప్రభావం భారత్‌పై పడినా ఇక్కడ సంక్షేమ పథకాలను ఆపలేదు. వాటిపై ఖర్చు తగ్గించలేదు. బడుగు, బలహీన వర్గాలకు ఆర్థిక చేయూత కొనసాగుతూనే ఉంది. అయినా మానవ అభివృద్ధి సూచీలో వెనకబడ్డామంటే ఎక్కడో ఏదో లోపం ఉన్నట్లే. సంక్షేమ, ఉపాధి పథకాల అమల్లో లసుగులున్నట్లు ఆర్థిక సర్వే విశ్లేషించింది. వ్యయాలు.. ఫలితాలుగా మారేలా అటు ఆర్థిక వృద్ధి, ఇటు సామాజిక అభివృద్ధి జరగాలని సూచించింది.

### యువతే మన బలం

2020 నాటికి భారత జనాభా సగటు వయస్సు 29. చైనా, అమెరికాల్లో అప్పటికి సగటు వయస్సు 37. 2011-2016 మధ్యే 20-35 వయస్సు ఉన్న వారి సంఖ్య ఎక్కువగా చేరుతుంది. ఇది భారత్‌కు ఎంతో మంచి అవకాశం. మానవ అభివృద్ధిలో పురోగతి సాధిస్తే యువ శక్తి.. దేశాభివృద్ధికి, ఆర్థికాభివృద్ధికి ఎంతో ఊతమిస్తుంది.

### సవాళ్లు.. పరిష్కారాలు

- శ్రామికవయస్సు ఉన్న వారి సంఖ్య గణనీయంగా ఉన్నందున ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటే మానవ అభివృద్ధిలో ఎంతో సానుకూల ముందడుగు వేయవచ్చు. దేశవ్యాప్తంగా మన జనాభా సగటు వయస్సు 29 అయినా పలు రాష్ట్రాల్లో సగటు వయస్సు దీన్ని దాటిపోయి ఉంది. అంటే శ్రామికవయస్సు తగ్గిపోతోందన్న మాట. ఈ సగటు వయస్సు ఇంకా పెరగకముందే అవకాశాలను వినియోగించుకోవాలి. ఆరోగ్యం విషయంలో పరిపుష్టులను చేయడంతో పాటు విద్యాపరంగా, నైపుణ్యాల పరంగా వారిని నిష్ణాతులను చేయాలి.
- అందరికీ ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడం, ఉన్నత

జీవన ప్రమాణాలు అందించడం ఒక పెద్దసవాల్. మౌలికసదుపాయాల అభివృద్ధి, ఉపాధిని కల్పించే పర్యాటకరంగంపై ప్రభుత్వం దృష్టి పెడుతోంది. ఇది సరైన చర్యే.

- సామాజిక, సంక్షేమ పథకాల్లో చాలా సందర్భాల్లో సారూప్యతలు ఉంటున్నాయి. పథకాలు కూడా ఎక్కువ సంఖ్యలో ఉంటున్నాయి. ఆశించిన ఫలితాలు రాకపోవడానికి ఇదీ ఒక కారణమే.
- వ్యయం.. ఫలితాలుగా మారడం లేదు. ఇందుకు ప్రధాన కారణం.. పంపిణీ (డెలివరీ)వ్యవస్థలో లోపమే. ఈ లోపాన్ని అధిగమించడానికి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని, ముఖ్యంగా ఐటీ పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవాలి. పరిపాలన పరంగా సంస్కరణలు రావాలి. పలు ప్రక్రియలను సరళీకరించాలి. లబ్ధిదారుల భాగస్వామ్యం పెరగాలి.
- సామాజిక రంగ పథకాలు, కార్యక్రమాల అమలులో ప్రైవేటు భాగస్వామ్యం, ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యం పెరగాలి. దీనివల్ల బినామీ లబ్ధిదారులను అరికట్టవచ్చు. ప్రత్యక్ష నగదు బదిలీ పథకం ఒక ఉదాహరణ.

జనాభాపరంగా మనకున్న అవకాశాలను ప్రయోజనాలుగా మలుచుకోవాలంటే సామాజిక మౌలిక సదుపాయాల రంగంలో, నైపుణ్య అభివృద్ధిలో భారీ పెట్టుబడులు, మహిళాసాధికారికత అవసరం.

ప్రస్తుతం నడుస్తున్న పథకాలకు నిధుల కేటాయింపులో ప్రతి ఏడాదీ ఎంతో కొంత పెంపు చూపించినంత మాత్రాన ప్రయోజనం లేదు. అలాగే కొత్త కొత్త పథకాలను ప్రవేశపెట్టినంత మాత్రానా ఫలితం ఉండదు. వివిధ పథకాలను కలిపేయడం, పునర్వ్యవస్థీకరించడం వంటి సంస్కరణలు అవసరం. జీరో బేస్డ్ బడ్జెట్ విధానం కావాలి. అంటే సదరు పని పూర్తి కావడానికి ఏ మేర నిధులు అవసరమో ఎప్పటికప్పుడు అంచనా వేసి కేటాయిస్తూ ఉండాలి.

ఆరోగ్య, విద్యారంగాల సూచీలను పరిశీలిస్తే పలు అభివృద్ధి చెందిన, అభివృద్ధి చెందుతున్న దేశాలకన్నా భారత్ చాలా వెనకబడి ఉన్నట్లు అర్థమవుతుంది. మానవఅభివృద్ధి సూచీలో ఈ రెండు రంగాలూ ఎంతో కీలకం. ఈ రెండు రంగాలనూ ఇంకా విస్తృతం చేసుకోవాల్సిన అవసరం ఉందని హెచ్‌డీఐ విశ్లేషణను బట్టి అర్థమవుతోంది. మనకంటే వెనకబడిన దేశంగా భావించే బంగ్లాదేశ్‌లో కూడా సగటు జీవిత కాలం ఎక్కువే. ఇక సగటు విద్యాకాలంలోనూ పాకిస్థాన్, బంగ్లాదేశ్‌కన్నా వెనకబడి ఉన్నాం.

**బడుల్లో ఏం నేర్పిస్తున్నట్లో..**

ట్యూషన్ ఫీజులు, యూనిఫారాలు, పుస్తకాల కొనుగోళ్లు లేని ప్రభుత్వ పాఠశాలలకు పంపాలా! లేదంటే ఈ భారాలన్నిటినీ మోయాల్సి వచ్చే ప్రయివేటు స్కూలును ఎంపిక చేసుకోవాలా! అనేది తల్లిదండ్రుల ముందు నిలిచిన సవాలు. తక్కువ ఖర్చుతో పోయే ప్రభుత్వ బడుల్లో చదువుల పరిస్థితి ఎలా ఉందా! అని తలిదండ్రులు ఆరా తీయడమూ సహజమే. అయితే, 2007-08, 2012-13 సంవత్సరాల్లో సర్కారీ పాఠశాలల్లో ఒక్కో చిన్నారిపై ప్రభుత్వ వ్యయం పెరిగినప్పటికీ అత్యధిక కుటుంబాలు ప్రభుత్వ స్కూళ్లకు తమ పిల్లలను దూరంగా ఉంచడం గమనార్హమైన పరిణామం. గ్రామీణ భారతావనిలో ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో చదువుల పరిస్థితి చూస్తే....గ్రామాల్లో ప్రయివేటు బడుల పనితీరు కూడా అంత ప్రోత్సాహకరంగా ఏమీ లేదు. మూడో తరగతికి వచ్చిన తర్వాత కూడా తప్పుల్లేకుండా ఒకటో క్లాసు పుస్తకం చదవగలిగిన పిల్లలు కేవలం 59 శాతం మందికి మాత్రమే ఉండటం శోచనీయం. అంటే...ప్రయివేటు పాఠశాలల్లో పిల్లలకు ఉన్న వనరుల లేమికి ఈ దుస్థితి అద్దం పడుతుంది. ఇక, గ్రామాల్లో ప్రభుత్వ బడుల సంగతైతే మరీ దారుణం. కాబట్టి విద్యా కార్యక్రమాలపై ప్రభుత్వం పునరాలోచించాల్సిన అగత్యం సుస్పష్టమౌతోంది.

ఆరోగ్యభాగ్యం... భారత ఆరోగ్య విధానం అనేది ప్రధానంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు...ఆసుపత్రుల మీదే కేంద్రీకృతమైంది. ఆసుపత్రుల్లో పడకల సంఖ్య, వైద్యులు, నర్సులున్నారా అనే గణాంకాలతోనే ఆరోగ్యసేవలను అంచనా వేస్తున్నారు. వాస్తవానికి పరిశుభ్రమైన తాగునీరు, పారిశుధ్యంపై సరిగా దృష్టి సారిస్తే...డయేరియా, మలేరియా వంటి ఎన్నో అంటువ్యాధులను అరికట్టవచ్చు. రోగనిరోధక టీకాల ద్వారా కూడా సత్ఫలితాలను సాధించవచ్చు. ఈ విధానాలతో ప్రస్తుతం ఉన్న బడ్జెట్ వనరులతోనే ఆరోగ్యభాగ్యాన్ని గుప్పిట్లో పెట్టుకోవచ్చు.

# ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నిరుద్యోగ సమస్య జాతీయ సగటు కన్నా ఎక్కువ

- అక్షరాస్యతలో ఛత్తీస్‌గఢ్ కంటే వెనుకబాటే..
- శిశు మరణాల రేటు ప్రతి వెయ్యికీ ఏకంగా 41..
- ఉపాధి కల్పనలోనూ తీసికట్టే...




ఈ నేపథ్యంలో యువతలో నైపుణ్యం పెంచటం, వారి సేవలను సమర్థంగా వినియోగించుకోవడం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల ముందున్న పెద్ద సవాల్.. ప్రధానంగా వారి ఆరోగ్యం, విద్య, ప్రమాణాలను పెంచడం, భద్రత అనేవి అతి ప్రాధాన్య అంశాలు... రాష్ట్రాల్లోని జనాభా సగటు వయసును దృష్టిలో ఉంచుకుని సామాజిక మౌలిక సదుపాయాలు, ఉపాధి అవకాశాల కల్పనతో పాటు మహిళా సాధికారతకు పెద్దపీట వేయాలి..కేంద్ర ప్రభుత్వం లోక్‌సభలో ప్రవేశపెట్టిన ఆర్థిక సర్వే నివేదికలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్విభజన బిల్లులోని పై అంశాలను ప్రముఖంగా ప్రస్తావించింది. ఆ బిల్లులో చెప్పినట్లు 14వ ఆర్థిక సంఘం రెండు రాష్ట్రాలకు వనరులు

## మానవ అభివృద్ధి సూచీలో దిగజారిన భారత ర్యాంకు

### ఈ విషయాల్లో సంతృప్తికరమే

హెచ్‌డీఐ ర్యాంకింగ్‌లో వెనకబడి ఉన్నా హెచ్‌డీఐ వృద్ధిరేటులో మాత్రం ముందంజలో ఉండడం సంతోషం కలిగించే విషయమే. పలు దేశాలతో పోల్చుకుంటే భారత్‌లోనే అసమానతలు తక్కువని మానవ అభివృద్ధి నివేదిక తేల్చి చెబుతోంది. అసమానతలను రెండు సూచీల ఆధారంగా విశ్లేషిస్తారు. ఒకటి గినీ కోఫిషెంట్ కాతా రెండోది క్వింటైల్ ఇన్‌కం రేషియో. ఈ రెండు సూచీల ప్రకారమూ భారత్‌లోనే అసమానతలు తక్కువగా ఉన్నాయని తేలింది. జనాభాలో అత్యంత సంపన్నులైన 20శాతం మంది ఆదాయం, అత్యంత పేదలైన 20శాతం మంది ఆదాయం మధ్య నిష్పత్తే క్వింటైల్ ఇన్‌కం రేషియో. ■

| దేశం | హెచ్‌డీఐ ర్యాంకింగ్ (2012) | సగటు జీవిత కాలం 2012లో (సం॥లు) | సగటు విద్యాకాలం 2010లో | హెచ్‌డీఐ వృద్ధిరేటు (2000-2012) |
|---|---|---|---|---|
| నార్వే | 1 | 81.3 | 12.6 | 0.9 |
| అమెరికా | 3 | 78.7 | 13.3 | 0.27 |
| శ్రీలంక | 92 | 75.1 | 9.3 | 0.76 |
| చైనా | 101 | 73.7 | 7.5 | 1.42 |
| భారత్ | 136 | 65.8 | 4.4 | 1.50 |
| బంగ్లాదేశ్ | 146 | 69.2 | 4.8 | 1.46 |
| పాకిస్థాన్ | 146 | 65.7 | 4.9 | 1.74 |
| ప్రపంచ సగటు | | 70.1 | 7.5 | 0.68 |

★ 25 ఏళ్లకు పైబడిన వారు సగటున పూర్తి చేసుకున్న విద్యాసంవత్సరాలను సగటు విద్యా కాలంగా నిర్వచిస్తారు.

సమకూర్చేందుకు అవసరమైన సిఫార్సులు చేస్తుందని పేర్కొంది.

### గుజరాత్‌లో నిరుద్యోగం అత్యల్పం.. మన వద్ద అత్యధికం

గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో అతి తక్కువ నిరుద్యోగ సమస్య ఉన్న రాష్ట్రం గుజరాత్. అక్కడి గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగం రేటు 1000కి మూడ్కు పట్టణ ప్రాంతాల్లో అది కేవలం 8. గుజరాత్ తర్వాతి స్థానాన్ని మధ్యప్రదేశ్, రాజస్థాన్ ఆక్రమించాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నిరుద్యోగ సమస్య జాతీయ సగటు కంటే ఎక్కువ. జాతీయ స్థాయిలో సగటు నిరుద్యోగం గ్రామీణ ప్రాంతాల్లో వెయ్యికి ఏడు, పట్టణ ప్రాంతాల్లో 36. ఉమ్మడి రాష్ట్రంలో గ్రామీణ నిరుద్యోగం వెయ్యికి 12, పట్టణ నిరుద్యోగ రేటు ఏకంగా 43గా ఉంది.

### అక్షరాస్యతలో ఛత్తీస్‌గఢ్ కంటే వెనుకబాటే..

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అక్షరాస్యత శాతం 67. ఇది జాతీయ అక్షరాస్యత శాతం 73 కంటే తక్కువ. జార్ఖండ్‌లో ఈ శాతం 66.4. ఛత్తీస్‌గఢ్‌లో అది 70.3కు దక్షిణాదిన కేరళ(94), కర్ణాటక(75.4), తమిళనాడు(80.1)ల కంటే ఉమ్మడి రాష్ట్రం ఎంతో వెనుకబడింది.

### శిశు మరణాల రేటు 41

శిశుమరణాలు కేరళలో అతి తక్కువ (1000కి 12 మాత్రం). మధ్యప్రదేశ్‌లో ఈ సంఖ్య 56. ఉమ్మడి రాష్ట్రంలో 2012 గణాంకాల మేరకు ప్రతి వెయ్యి శిశువుల్లో 41 మరణాలు నమోదయ్యాయి.

### ఉపాధి కల్పనలోనూ...

ఉపాధి పనిదినాల కల్పనలో తమిళనాడు, కేరళలవే తొలి రెండు స్థానాలు. తమిళనాడులో ప్రతి కుటుంబానికి 59, కేరళలో 57 రోజుల పని కల్పించారు. ఉమ్మడి రాష్ట్రంలో 2013-14లో సగటున ప్రతి కుటుంబానికి 50 రోజుల పనిదినాలు లభించాయి. ఉపాధిహామీలో మహిళల వాటాల్లోనూ ఉమ్మడి రాష్ట్రం వెనుకబడింది. కేరళలో ఇది 93.4, తమిళనాడులో 84.1శాతంగా ఉంది. ఉమ్మడి రాష్ట్రంలో ఇది కేవలం 58.2 శాతం.

## కేంద్ర ఆర్థిక సర్వే 2013-14

- 2013-14 ఏడాదిలో 15,353 మిలియన్ డాలర్ల ఎగుమతులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి జరిగాయి. ఇది 2012-13 ఏడాదిలో ఎగుమతుల కన్నా 0.1 శాతం ఎక్కువ. 2011-12లో 5.2 శాతం కాగా, 2012-13లో 4.8శాతం, 2013-14లో 4.9 శాతంగా నమోదైంది. ఎగుమతుల్లో వృద్ధిరేటు 7.3 శాతంగా ఉంది.
- జనాభా పెరుగుదల రేటును నియంత్రిస్తూ బాలబాలికల నిష్పత్తి పెరిగేలా చేసిన రాష్ట్రాల్లో కేరళది అగ్రస్థానం. ఆంధ్రప్రదేశ్‌ది రెండోస్థానం. జనాభా వృద్ధిరేటు ఆంధ్రప్రదేశ్‌లో 11 శాతం ఉండగా, బాలబాలికల నిష్పత్తి 1000:993గా పేర్కొన్నారు.
- జాతీయ ఆరోగ్య మిషన్ కింద 24 గంటలు పనిచేసే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నిర్వహణలో కర్ణాటక ముందుంది. తమిళనాడుది రెండో స్థానం. ఉమ్మడి రాష్ట్రంలో ఎల్లవేళలా పనిచేసే ఆరోగ్య కేంద్రాలు కేవలం 1183 మాత్రమే. కర్ణాటకలో వీటిసంఖ్య ఏకంగా 2328.
- చెన్నై - బెంగళూరు - చిత్రదుర్గ 560 కి.మీ పారిశ్రామిక కారిడార్‌తో కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాలకు ప్రయోజనం కలుగుతుందని సర్వే నివేదికలో వివరించారు. ఈ కారిడార్‌లో 25 ప్రాధాన్య ప్రాజెక్టులను గుర్తించారు.
- విశాఖ-చెన్నై పారిశ్రామిక కారిడార్‌ను నిర్దేశించిన గడువులోగా చేపట్టేందుకు తుది కసరత్తు జరుగుతోంది. పునర్విభజన బిల్లులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించిన అభివృద్ధి అంశాల్లో ఈ కారిడార్‌ను పేర్కొనగా ఆసియా అభివృద్ధి బ్యాంకు సాయంతో దీన్ని చేపట్టనున్నారు.
- గత ఆర్థిక సంవత్సరంలో ఇందిరా ఆవాస్ యోజన కింద 1,72,621 ఇళ్లను నిర్మించారు. నిర్దేశించిన లక్ష్యంలో ఇది 83.3 శాతం.
- రైతులే తమ ఉత్పత్తులను నేరుగా విక్రయించుకునేందుకు కల్పించిన చక్కటి అవకాశంగా కేంద్రం రైతుబజార్లను అభివర్ణించింది. ■

# ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు వర్కింగ్ కమిటీలు

## లోక్‌సత్తా పార్టీ జాతీయ అధ్యక్షులు డా॥ జయప్రకాష్ నారాయణ్ ప్రకటన

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో, గ్రేటర్ హైదరాబాద్‌లో లోక్‌సత్తా పార్టీకి నాయకత్వ బాధ్యతలు నిర్వహించేందుకు అడహాక్ కమిటీలను పార్టీ జాతీయ అధ్యక్షుడు డా॥ జయప్రకాష్ నారాయణ్ ప్రకటించారు. తదుపరి ఉత్తర్వులు జారీ లేదా పార్టీ అంతర్గత ఎన్నికలు పూర్తవటం, రెంటిలో ఏది ముందైతే అప్పటి వరకూ ఈ కమిటీల సభ్యులు రెండు రాష్ట్రాలలో, గ్రేటర్ హైదరాబాద్‌లో పార్టీ కార్యకలాపాలను నిర్వహిస్తారని తెలిపారు.

"ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కి ఎన్నికైన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కటారి శ్రీనివాసరావు, పి. రవిమారుత్ ఇక మీదట జాతీయ కౌన్సిల్ సభ్యులుగా ఉంటారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాల కమిటీలలో వీరిరువురూ ప్రత్యేక ఆహ్వానితులుగా ఉంటారు. వీరికి రెండు కమిటీల్లో పూర్తిస్థాయి ఓటింగ్ హక్కులుంటాయి" అని జేపీ తెలిపారు.

### ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వర్కింగ్ కమిటీ

డి.వి.వి.ఎస్ వర్మ (అధ్యక్షుడు), అల్లు శివరమేష్ రెడ్డి (ప్రధాన కార్యదర్శి), వైడి రామారావు (ఉపాధ్యక్షుడు), కె. ఓంకార్ (ఉపాధ్యక్షుడు), భీశెట్టి బాబ్జీ (ఉపాధ్యక్షుడు), నర్రా శ్రీధర్ (ఉపాధ్యక్షుడు), చెన్నుపాటి వజీర్ (ఉపాధ్యక్షుడు), పంచాది రాంబాబు (ఉపాధ్యక్షుడు), వెంకటేశ్వర్లు (ఉపాధ్యక్షుడు), జె. ఐరామ్మూర్తి (కార్యదర్శి), టి.ఆర్ జగన్నాథరెడ్డి (కార్యదర్శి), ఎస్. జానకిరామరాజు (కార్యదర్శి), సునీతా చౌదరి (కార్యదర్శి), ఎం. సిద్ధయ్య నాయుడు (కార్యదర్శి), పి.వి రమణ (కార్యదర్శి), మహమ్మద్ ఇస్మాయిల్ (కార్యదర్శి).

### ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రమశిక్షణా సంఘం

డా॥ కొండయ్య, డా॥ పట్టాభి రామయ్య, జి. జానకి రామరాజు, డా॥ పి. చంద్రమౌళి, డా॥ రాధాదేవి, ప్రొఫెసర్ డి. విష్ణుమూర్తి (కార్యదర్శి)

### తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ కమిటీ

బండారు రామ్మోహన్ రావు (అధ్యక్షులు), ఎం. పాండు రంగా రావు (ఉపాధ్యక్షులు), డా॥ మర్రి రాంరెడ్డి (ఉపాధ్యక్షులు), గీతామూర్తి (ఉపాధ్యక్షులు), గౌస్ మొయినుద్దీన్ (ఉపాధ్యక్షులు), మహేశ్వరపు గట్టయ్య (ఉపాధ్యక్షులు), డి. లక్ష్మి (ఉపాధ్యక్షులు), మారేపల్లి శ్రీనివాస రెడ్డి (జనరల్ సెక్రటరీ), తుమ్మనపల్లి శ్రీనివాస్ (సెక్రటరీ), సాతులూరి గోవిందరావు (సెక్రటరీ), కుర్మ జగన్ (సెక్రటరీ), బొల్లం రవి (సెక్రటరీ), సరోజాదేవి (సెక్రటరీ), జట్టి రవి (సెక్రటరీ), పి. భాస్కరరావు (ట్రెజరర్), గజానని (అధ్యక్షులు) మహిళాసత్తా, శివాజీ రాజు (అధ్యక్షులు) యువసత్తా,

### జీహెచ్ఎంసీ కమిటీ

రాము దోసపాటి (అధ్యక్షుడు), వేణుగోపాల్ (ప్రధాన కార్యదర్శి), శ్రీనివాస్ గౌర్తి (ఉపాధ్యక్షుడు), పి. భవానీ (ఉపాధ్యక్షురాలు), శివరామకృష్ణ (ఉపాధ్యక్షుడు), సత్యనారాయణ (కార్యదర్శి), బాబు ఆనంద్ (కార్యదర్శి), బాబూరావు, దేవీ ప్రసాద్, దిలీప్ శంకర్ రెడ్డి, హైమా ప్రవీణ్, జగన్ మోహన్ మెట్ల, కాంతిమతి కన్నన్, డా॥ లింగమూర్తి, రాజేశ్వరరావు, రామచంద్రరావు, దాసరి రత్నం, పి. రోహిత్ కుమార్, సాయిబాబా, బొంతు సాంబిరెడ్డి, పి. శివాజీరాజు, కె. సోల్కర్ రెడ్డి, శ్రీనివాసన్, డా॥ సునీత, వెంకటరెడ్డి.

### ప్రత్యేక ఆహ్వానితులు:

శేషగిరిరావు, సరోజ, కె. శ్రీనివాసవర్మ, శ్రీనివాస రెడ్డి, కె. శివరామకృష్ణ

పార్టీ జీహెచ్ఎంసీ సమన్వయ బాధ్యతల్ని రాష్ట్ర కమిటీ తరపున కె. శివరామకృష్ణ నిర్వహిస్తారు. ■

# పోలవరం లో పునరావాసమే కీలకం

- కేంద్ర నిధులు సకాలంలో అందాలి
- "పోలవరం" పూర్తి చేయడానికి ఇవే ప్రధానం
- తొమ్మిదేళ్లలో జరిగిన పనులు 32 శాతమే
- రూ.16వేల కోట్లు ఉంటేనే ప్రాజెక్టు నిర్మాణం పూర్తి

పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి జాతీయ హోదా వచ్చింది. ముంపు గ్రామాలు, మండలాలను ఆంధ్రప్రదేశ్‌లో విలీనం చేసేందుకు ఆమోదముద్ర పడింది. ఇక సకాలంలో పునరావాస ప్రక్రియ పూర్తి చేయడం, అవసరమైన మేరకు కేంద్రం నిధులు ఇవ్వడంపైనే ప్రాజెక్టు భవిష్యత్తు ఆధారపడి ఉంది. 2005లో రూ.10,521 కోట్లతో ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని చేపట్టింది. దీని ద్వారా 7.2 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరందడంతోపాటు కృష్ణా బేసిన్‌కు 80 టీఎంసీల నీటి మళ్లింపు, విశాఖ జిల్లాలో పారిశ్రామిక అవసరాలకు నీరందించడం లక్ష్యం. ఈ ప్రాజెక్టుకు జాతీయ హోదాపై నాలుగైదేళ్లుగా దోబూచులాడిన కేంద్రం.. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన సందర్భంగా ఆ హోదా కల్పిస్తూ నిర్ణయం తీసుకొంది. పునర్విభజన చట్టం ప్రకారం ముంపు గ్రామాలు ఆంధ్రలో విలీనం కాగా.. ఇప్పుడు ముంపు గ్రామాలున్న మండలాలు కూడా ఆంధ్రప్రదేశ్‌లో కలిశాయి. దీంతో ప్రాజెక్టు నిర్మాణం వేగం పుంజుకుంటుందన్న అభిప్రాయంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉంది.

### వేగం పుంజుకుంటేనే..

పోలవరం ప్రాజెక్టు నిర్మాణం 2005లో ప్రారంభమైనా ఇప్పటి వరకు జరిగింది 32 శాతం మాత్రమే. కుడి, ఎడమ ప్రధాన కాలువల నిర్మాణ పనులు 65 శాతం పూర్తయ్యాయి.



అయితే కీలకమైన స్పిల్‌వే, డ్యాం పనులు కేవలం 12 శాతం మాత్రమే జరిగాయి. ఈ పనులు ఎంత వేగంగా జరుగుతాయన్న దానిపైనే ప్రాజెక్టు పురోగతి ఆధారపడి ఉంది.

**తొమ్మిదేళ్లలో రెట్టింపైన వ్యయం!**

పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి 2005లో రూ.10,521 కోట్లతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పరిపాలనా అనుమతి ఇచ్చింది. పెరిగిన ధరలను పరిగణనలోకి తీసుకుని 2010-11లో ఈ అంచనాను సవరించి రూ.16,010 కోట్లుగా నిర్ణయించింది. ఈ మేరకు ఆదేశాలు కూడా జారీ చేసింది. అయితే కేంద్ర ప్రభుత్వం కొత్తగా తెచ్చిన భూసేకరణ, పునరావాస చట్టం ప్రకారం అదనంగా అయ్యే వ్యయంతోపాటు, నిర్మాణంలో పెరిగిన ధరలను పరిగణనలోకి తీసుకొంటే తాజా అంచనా వ్యయం రూ.20వేల కోట్లు దాటుతుందని సంబంధిత వర్గాలు తెలిపాయి. ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించినందున నిర్మాణ వ్యయం మొత్తం కేంద్రమే భరించాల్సి ఉంటుంది. దీనిలో ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేసిన రూ.5,200 కోట్లు పోనూ రూ.15వేల కోట్ల నుంచి రూ.16వేల కోట్ల వరకు ఖర్చు పెడితేనే నిర్మాణం పూర్తవుతుంది. ఈ ప్రాజెక్టును నాలుగేళ్లలో పూర్తి చేయాలన్నది లక్ష్యం. అంటే ఏడాదికి రూ.నాలుగువేల కోట్లు కేంద్రం ఖర్చు చేయాల్సి ఉంటుంది. కేంద్రం నిధులిచ్చినా దీనికి తగ్గట్లుగా గుత్తేదారులు పనులు చేయడమూ కీలకమే. పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి ప్రత్యేకంగా ఓ అథారిటీని కేంద్రం ఏర్పాటు చేసింది. అయితే దీనికి సీఈవోనుగానీ, సభ్యులను గానీ నియమించలేదు. పోలవరం ప్రాజెక్టు ఫండ్‌కు ప్రత్యేకంగా అథారిటీని ఏర్పాటు చేసి దీని ద్వారానే ప్రతి పైసా ఖర్చు చేయాల్సి ఉంటుంది.

**పునరావాసమే ప్రధాన సమస్య**

పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో అత్యంత కీలకమైంది పునరావాసం. 2005లో ఈ ప్రాజెక్టు పనులు ప్రారంభించినప్పుడు ఆంధ్రప్రదేశ్‌తో పాటు ఛత్తీస్‌గఢ్, ఒడిశా రాష్ట్రాల్లో కలిపి 288 గ్రామాల్లో 47,911 కుటుంబాలకు చెందిన 1,95,357 మంది నిర్వాసితులవుతారని అంచనా వేశారు. ఇందులో ఆంధ్రప్రదేశ్‌లోని 276 గ్రామాల్లో 44,574 కుటుంబాలకు చెందిన 1,77,275 మంది ముంపు బారినపడతారని పేర్కొన్నారు. ఇందులో 205 గ్రామాలు ఖమ్మం జిల్లాలో ఉండగా, మిగిలిన గ్రామాలు తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో ఉన్నాయి. తాజాగా ఖమ్మం జిల్లాలోనే 297 గ్రామాలు ముంపునకు గురవుతాయని తేల్చారు. వీరికోసం 305 పునరావాస కేంద్రాలను నిర్మించాల్సి ఉంది. మూడోవంతుకు పైగా నిర్వాసితులు ఖమ్మం జిల్లాలోనే ఉండగా, ఇందులో సగం మంది గిరిజనులు. వీరి నుంచి సేకరించే భూమికి ప్రత్యామ్నాయంగా భూమి కేటాయించాలి. ఇప్పటివరకు ఈ ప్రాజెక్టు కోసం 60వేల ఎకరాల భూమిని సేకరించారు. కుడి, ఎడమ కాలువల కోసం 20వేల ఎకరాలు సేకరించగా.. మిగిలింది ముంపునకు గురయ్యే ప్రాంతంలో సేకరించిన భూమి. మరో 40 వేల ఎకరాలు సేకరించాల్సి ఉంది. ముంపు ప్రాంతాల్లో సేకరించిన భూమికి పరిహారం ఇచ్చారు తప్ప పునరావాస కాలనీల నిర్మాణం ప్రారంభం కాలేదు. పోలవరం హెడ్‌వర్క్స్ వల్ల తూర్పుగోదావరి జిల్లాలో నాలుగు, పశ్చిమ గోదావరి జిల్లాలో మూడు గ్రామాలు ముంపునకు గురవుతాయి. ఈ ఏడు గ్రామాలకు కూడా ఇప్పటివరకు పునరావాసం పూర్తి కాలేదు. కొన్ని గ్రామాల నిర్వాసితులు గట్టిగా వ్యతిరేకిస్తూ పనులను తరచూ అడ్డుకొంటున్నారు. ఖమ్మం జిల్లాలో ముంపునకు గురయ్యే కుటుంబాల్లో భూమిని కోల్పోయిన గిరిజనులకు ప్రత్యామ్నాయంగా భూమిని ఇవ్వడం, కొత్త భూసేకరణ-పునరావాసచట్టం ప్రకారం సదుపాయాలు కల్పించడం సవాలుతో కూడుకున్న పని. జలయజ్ఞం ప్రారంభమైన తర్వాత పలు ప్రాజెక్టుల కింద పునరావాసం కల్పించినా ఏ ఒక్క చోట కూడా ఈ ప్రక్రియ సక్రమంగా పూర్తి కాలేదు. ఈ నేపథ్యంలో వేల కుటుంబాలకు పునరావాసం కల్పించడం కత్తిమీద సామేనన్న భావన వ్యక్తమవుతోంది. ■

# నోటరీకి చెల్లు చీటీ- పత్రాలపై సెల్ఫ్ అటెస్టేషన్ చాలు

## అమల్లోకి పరిపాలనా సంస్కరణల కమిషన్ సిఫార్సు

- గెజిటెడ్ సంతకాలు కూడా వద్దు..
- కేంద్ర ప్రభుత్వ కీలక నిర్ణయం
- డబ్బు, సమయం ఆదా అవుతుందని భావన

నోటరీ గోల వదలనుంది! గెజిటెడ్ అధికారి సంతకం బాధ తప్పనుంది! పరిపాలనా సంస్కరణల్లో భాగంగా కేంద్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది! ప్రభుత్వ కార్యకలాపాలకు సంబంధించిన వ్యవహారాల్లో నోటరీ లేదా గెజిటెడ్ అధికారి సంతకం తీసుకుని అఫిడవిట్లు దాఖలు చేయాల్సిన అవసరం లేదని తేల్చి చెప్పింది! ఆయా పత్రాలపై దరఖాస్తుదారులు సంతకం (సెల్ఫ్ అటెస్టేషన్) చేస్తే చాలని స్పష్టం చేసింది. తద్వారా, దేశవ్యాప్తంగా పౌరులకు భారీ ఊరటనిచ్చింది. అంతేనా.. వివిధ దరఖాస్తు ఫారాలతోపాటు నోటరీ లేదా గెజిటెడ్ అధికారి సంతకంతో కూడిన అఫిడవిట్లను సమర్పించాలంటూ ప్రస్తుతం ఉన్న నిబంధనలను సమీక్షించాలని, డాక్యుమెంట్లపై సెల్ఫ్ అటెస్టేషన్ చేసే పద్ధతిని ప్రవేశపెట్టాలని రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించింది. కేంద్ర ప్రభుత్వంలోని అడ్మినిస్ట్రేటివ్ అండ్ పబ్లిక్ గ్రీవెన్సెస్ విభాగంలోని అధికారి ఒకరు ఈ విషయాన్ని వెల్లడించారు. "అఫిడవిట్ తీసుకోవడం అనేది సంక్లిష్టమైన ప్రక్రియ. నోటరీ నుంచి అఫిడవిట్ తీసుకోవాలంటే వంద నుంచి ఐదు వందల వరకూ సమర్పించుకోవాల్సి వస్తోంది. ఇక తగిన డాక్యుమెంట్లు లేకపోతే చాలామంది గెజిటెడ్ అధికారులు సంతకం చేయడం లేదు. గ్రామాలు, మారుమూల ప్రాంతాల్లో ఈ పరిస్థితి మరీ ఇబ్బందికరంగా మారింది. సెల్ఫ్ అటెస్టేషన్‌కు రాష్ట్ర ప్రభుత్వాలు అంగీకరిస్తే ప్రజల నెత్తిమీద పాలు పోసినట్లే" అని ఆయన వ్యాఖ్యానించారు. వాస్తవానికి, రిజిస్ట్రేషన్ నుంచి ఫీజు రీయింబర్స్‌మెంట్ వరకు ప్రభుత్వంతో సంబంధం ఉన్న అనేక కార్యక్రమాలకు నోటరీ లేదా గెజిటెడ్ అధికారి సంతకం తప్పనిసరి అవుతున్న సంగతి తెలిసిందే. ఒకవేళ నిజంగా తప్పు జరిగినప్పుడు సదరు నోటరీ లేదా గెజిటెడ్ అధికారిని బాధ్యులను చేయకపోయినా ఈ విధానాన్నే కొనసాగిస్తున్నారు. దీనికితోడు, నోటరీతోపాటు కొన్ని సందర్భాల్లో గెజిటెడ్ సంతకానికి కూడా డబ్బులు సమర్పించుకోవాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలోనే, రెండో పరిపాలనా సంస్కరణల కమిషన్ "పౌరుడు కేంద్రంగా పాలన – ప్రభుత్వ పాలనకు గుండెకాయ" అనే అంశంపై తన 12వ నివేదికను కేంద్రానికి సమర్పించింది. సెల్ఫ్ అటెస్టేషన్ ప్రక్రియకు సంబంధించిన పద్ధతులను సరళీకరించాలని సూచించింది. దీనిని స్ఫూర్తిగా తీసుకుని కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు, కొంతమంది మంత్రులు మార్కుల ధ్రువపత్రాలు, జనన ధ్రువీకరణ పత్రాలు తదితరాలకు నోటరీ, గెజిటెడ్ సంతకాలకు బదులుగా సెల్ఫ్ అటెస్టేషన్‌ను అమలు చేశారు. ఈ పద్ధతిలో చివరి దశలో ఒరిజినల్ ధ్రువీకరణ పత్రాలను చూపించాల్సి ఉంటుంది" అని అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులకు కేంద్రం పంపిన అధికారిక ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. నోటరీ లేదా గెజిటెడ్ సంతకాలతో డబ్బుతోపాటు సమయం కూడా వృథా అవుతోందని, దీని బదులు సెల్ఫ్ అటెస్టేషన్ పౌరులకు అనుకూలంగా ఉంటుందని ఆ ఉత్తర్వుల్లో వివరించారు. ప్రస్తుత విధానాన్ని సమీక్షించి వీలున్న మేరకు సెల్ఫ్ అటెస్టేషన్‌కు పెద్దపీట వేయాలని రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్రం సూచించింది.

### విద్యుత్ ఒప్పందాలలో కాంపిటిటివ్ బిడ్డింగ్

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఇంధన శాఖలు రూపొందించిన మోడల్ సౌర విద్యుత్ కొనుగోలు ఒప్పందాల ప్రతిపాదనలను ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (ఏపీఈఆర్సీ) ప్రజలకు అందుబాటులో ఉంచింది. కాంపిటిటివ్ బిడ్డింగ్ ద్వారా విద్యుత్ కొనుగోలు చేసేందుకు చేసుకున్న పీపీఏ ప్రతిపాదనలు బహిరంగంగా ఉంచింది. యూనిట్ 6.49 చెల్లించేందుకు ప్రాథమికంగా ఏపీ డిస్కంలు అంగీకరించాయి. అయితే... కాంపిటిటివ్ బిడ్డింగ్‌లో ఈ ధర మరింత తక్కువ అయ్యే అవకాశాలున్నాయని ఇంధన శాఖ వర్గాలు వివరిస్తున్నాయి. మున్ముందు వీటి ధర 3.50 నుంచి 4.70 రూపాయల మధ్య ఉంటుందని భావిస్తున్నారు. ఇదే విధంగా – కాంపిటిటివ్ బిడ్డింగ్ ద్వారా సౌర విద్యుత్ కొనుగోలు సందర్భంగా యూనిట్ ధర మరింత తగ్గే వీలుందని తెలంగాణ ఇంధన శాఖ అధికారులు భావిస్తున్నారు.

# దేశంలో ఐదు పర్యాటక వలయాల అభివృద్ధికి రూ.500 కోట్లు

## కేంద్ర బడ్జెట్‌లో నూతన పథకాలకు శ్రీకారం



దేశ సాంస్కృతిక సుసంపన్నతను, చరిత్రాత్మక, మత, సహజసిద్ధమైన వారసత్వాన్ని సంరక్షించుకోవటంతో పాటు భారీగా ఉపాధి కల్పనకు అవకాశమున్న పరిశ్రమగానూ పర్యాటక రంగాన్ని గుర్తిస్తున్న కేంద్ర ప్రభుత్వం తాజా బడ్జెట్‌లో అందుకు అనుగుణంగా నిధులు కేటాయించింది. ప్రత్యేక ఇతివృత్తాలతో ఐదు పర్యాటక వలయాలను (టూరిస్ట్ సర్క్యూట్స్) ఏర్పాటు చేసేందుకు రూ.500 కోట్ల కేటాయింపునకు ఆర్థిక మంత్రి జైట్లీ ప్రతిపాదించారు. మరికొన్ని కొత్త పథకాలనూ ప్రకటించారు.

**ముఖ్యాంశం**

2012లో మనదేశం పర్యాటకరంగం ద్వారా రూ.6,40,000 కోట్ల ఆదాయాన్ని అర్జించింది. ఇది దేశ జీడీపీలో 6.6 శాతం. ఈ రంగం దాదాపు నాలుగు కోట్ల మందికి ఉపాధి కల్పిస్తోంది. పర్యాటకరంగం వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రపంచదేశాల్లో భారత్ ఒకటి.

- జాతీయ వారసత్వ నగర అభివృద్ధి, ఉద్ధరణ (నేషనల్ హెరిటేజ్ సిటీ డెవలప్‌మెంట్ అండ్ ఆగ్‌మెంటేషన్ యోజన-హృదయ్) పథకాన్ని మధుర, అమృత్‌సర్, గయా, కాంచీపురం, వెల్లంకని, అజ్మీర్‌లలో ఈ ఆర్థిక సంవత్సరంలోనే ప్రారంభిస్తారు. ఇందుకు గాను రూ.200 కోట్లు కేటాయించారు. ప్రభుత్వం, విద్యా సంస్థలు, స్థానికుల భాగస్వామ్యంతో దీనిని అమలుపరుస్తారు.
- జాతీయ తీర్థయాత్రల పునరుద్ధరణ, ఆధ్యాత్మిక ఉద్ధరణ కార్యక్రమం (నేషనల్ మిషన్ ఆన్ పిలిగ్రిమేజ్ రెజువనేషన్

అండ్ స్పిరిచ్యువల్ ఆగ్‌మెంటేషన్ డ్రైవ్‌-ప్రసాద్‌) ప్రారంభం. దీని కోసం రూ.100 కేటాయించారు.

- పురావస్తు ప్రాధాన్య ప్రాంతాల పరిరక్షణకు రూ.100 కోట్లు.
- సారనాథ్‌-గయా-వారణాసి ప్రాంతాలను బౌద్ధ పర్యాటక వలయంగా అభివృద్ధి చేయటం. ప్రపంచ పర్యాటకులను ఆకట్టుకొనేలా అత్యాధునిక వసతులను ఈ ప్రాంతాల్లో అభివృద్ధిపరచటం.
- అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షిస్తున్న గోవాలో ప్రపంచ స్థాయి ప్రమాణాలతో కన్వెన్షన్‌ సెంటర్‌ అభివృద్ధికి ప్రతిపాదన. పీపీపీ పద్ధతిలో వసతుల కల్పనకు ప్రాధాన్యం.
- పర్యాటకరంగం దేశ సామాజిక-ఆర్థిక అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తుంది. దీనిద్వారా విదేశీ మారకద్రవ్యం లభించటమేగాక భారీఎత్తున ఉద్యోగావకాశాలు ఏర్పడుతున్నాయి. మౌలిక సదుపాయాలు అభివృద్ధి చెందుతున్నాయి.
- పురావస్తు-వారసత్వసంపద, సాంస్కృతిక-ఆధ్యాత్మిక, హిమాలయాలు, ఎడారులు, తీరప్రాంతం, ఆయుర్వేదం-ఇతర వైద్యవిధానాల వంటి అంశాల ఆధారంగా దేశవ్యాప్తంగా 50 పర్యాటక వలయాలను (టూరిస్ట్‌ సర్క్యూట్స్‌) వీలైనంత త్వరగా అభివృద్ధి చేయటానికి భాజపా కట్టుబడి ఉంది.
- పర్యాటకరంగంలో నిపుణులను తయారుచేయటానికి వీలుగా ఒక కోర్సును ప్రవేశపెడతాం.
- పర్యాటక ప్రాజెక్టులకు సమగ్రమైన ప్రణాళికలు వేసి, వాటిని ఆచరణలో పెట్టటంలో ప్రభుత్వపరంగా చిత్తశుద్ధి కనిపించటం లేదు.
- దేశంలోని పర్యాటకప్రాంతాల గురించి విదేశాల్లో పెద్దఎత్తున ప్రచారం చేసి విదేశీయుల్ని ఆకర్షించే ప్రయత్నాలు జరగటం లేదు.
- శాంతిభద్రతల సమస్యలు, ఉగ్రవాద దాడుల వంటి ఘటనలు పర్యాటకరంగానికి పెనుసవాళ్లుగా మారుతున్నాయి. ■



# నగరాల్లో ఈ-మరుగుదొడ్లు

ఆంధ్రప్రదేశ్‌ను పరిశుభ్ర రాష్ట్రంగా తీర్చిదిద్దే కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం ఆధునిక ప్రజా మరుగుదొడ్లు నిర్మించనుంది. నగరాలు, పట్టణాల్లో బహిరంగ విసర్జన శాశ్వతంగా నిర్మూలించే కార్యక్రమంలో భాగంగా ఈ నిర్ణయం తీసుకుంది. తొలివిడతలో విజయవాడ, విశాఖపట్నం, తిరుపతితో పాటు ప్రధాన నగరాల్లో ఆగస్టులోగా ప్రజా మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. ఆ తరువాత మిగతా పట్టణాల్లో పూర్తిస్థాయిలో అమలు చేస్తారు. నగర పాలక సంస్థల పరిధిలో చెన్నై, తిరువనంతపురం తరహాలో మరుగుదొడ్లను నిర్మించనుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు పురపాలక శాఖ ఉన్నతాధికారుల బృందం ఇప్పటికే ఆయా నగరాల్లో పర్యటించింది. అక్కడి మరుగుదొడ్ల నిర్మాణం, నిర్వహణను పరిశీలించింది. బహిరంగ విసర్జన నిర్మూలించడంతో పాటు, మహిళలకు ఇబ్బందులు లేకుండా వినియోగించుకునేందుకు వీలుగా పరిశుభ్ర వాతావరణం ఉండేలా వీటిని నిర్మించాలని సీఎం ఆదేశించారు. మరుగుదొడ్ల నిర్మాణానికి అనువైన ప్రదేశాలను ఎంపిక చేయాలని నగర పాలక సంస్థల కమిషనర్లను పురపాలక శాఖ కమిషనర్ ఆదేశించారు. తొలుత పైలెట్ ప్రాజెక్టు కింద రెండేసి మరుగుదొడ్లు (ఒకటి తమిళనాడులోని "నమ్మటాయిలెట్, రెండోది కేరళలోని "ఈ-టాయిలెట్" తరహాలో) నిర్మించనున్నారు. నెలాఖరులోగా టెండర్ల ప్రక్రియ పూర్తిచేసి, ఆగస్టు 31నాటికి అందుబాటులోకి తీసుకురానున్నారు.

**త్రివేండ్రం ఈ-టాయిలెట్**

- పూర్తిస్థాయి ఆధునాతమైనది. ఆటోమేటెడ్, ఎలక్ట్రానిక్ వ్యవస్థతో ఉంటుంది.
- కాపలా వ్యవస్థ లేకుండా ఆన్‌లైన్ ద్వారా, తక్కువ నీటి వినియోగంతో నిర్వహించవచ్చు.
- ఇప్పటికే పది రాష్ట్రాల్లో 450 ఈ-మరుగుదొడ్ల నిర్మాణం పూర్తయింది.
- ఆటోమేటెడ్ ఫ్లష్‌తో పాటు ఫ్లాట్‌ఫాం కూడా శుభ్రమవుతుంది. సెన్సార్ వ్యవస్థ ఉంటుంది.
- శానిటరీ నాప్‌కిన్ విక్రయ యంత్రాలు ఉంటాయి.



- మరుగుదొడ్డి వినియోగానికి, ప్రవేశానికి ఈ-కాయిన్స్ ఉంటాయి. వీటిని బాక్సులో వేస్తేనే తలుపు తెరుచుకుంటుంది.
- టాయిలెట్‌లో నీటి లభ్యత, నిర్వహణ వివరాలన్నీ ఈ-కాయిన్స్, సెన్సార్‌ల సహాయంతో ఆన్‌లైన్‌లో తెలుసుకోవచ్చు.
- టాయిలెట్లపై ప్రకటనలు, ఈ-కాయిన్స్ విక్రయం ద్వారా అవసరమైన నిధులను సమకూర్చుకుంటారు.

చెన్నై "నమ్మటాయిలెట్"

- ఇవి ఆధునికమైనవి. ఎక్కడైనా తేలికగా ఏర్పాటు చేయవచ్చు. నిర్వహించవచ్చు. రెండు నెలల్లో నిర్మాణం పూర్తవుతుంది.
- మహిళల అవసరాలకు అనుగుణంగా ఏర్పాట్లు, రక్షణ వ్యవస్థ ఉంటుంది.
- సౌర విద్యుత్తుతో కూడిన ఎల్ఈడీ లైట్లు, సెన్సార్ వ్యవస్థ ఉంటాయి.
- బహిరంగ విసర్జన చేస్తున్న 2022 ప్రదేశాల్లో వీటిని నిర్మిస్తున్నారు.
- పురుషులు, స్త్రీలు, పిల్లలు, వికలాంగులు, వృద్ధులు వేర్వేరుగా వినియోగించుకునేందుకు వీలుగా ఉంటాయి.
- వీటి నిర్మాణానికి రూ. 8.5లక్షల నుంచి 15 లక్షల వరకు ఖర్చు అవుతుంది.
- 24 గంటలు అందుబాటులో ఉంటుంది. టాయిలెట్ నిర్మించిన గుత్తేదారు ఏడేళ్ల పాటు నిర్వహిస్తారు.
- ఆటోమేటెడ్ ఫ్లష్ వ్యవస్థ ఉంటుంది. ఉచితంగా వినియోగించుకోవచ్చు. ■



ఆంధ్ర యూనివర్శిటీ




శ్రీకృష్ణ దేవరాయ యూనివర్శిటీ

RNI.Reg. No. APTEL/2010/32219 Postal Reg. No. HD/1126/2013-15 Published on July 16th , 2014



Book-Post

PRINTED MATTER

If not delivered please return to:

Lok Satta Times

8-2-674B/2/9, Plot No. 93
Happy valley, Road No. 13A
Banjara Hills, Hyderabad - 500 034

To,

Edited, Printed & Published at Hyderabad by Dr. Jayaprakash Narayan, Flat No. B. 504, Pasha Court, Somajiguda, Hyderabad - 500 082, Printed at Kala Jyothi Process Pvt., Ltd., 1-1-60/5, RTC"X" Roads, Hyderabad